తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి

www.janamsakshi.org

మంగళవారం

22 సెప్టెంబర్ 2026

పేజీలు : 8

Follow :






# భూసేకరణ, ఆర్&ఆర్ పనులు వేగవంతం చేయాలి

## ప్రాజెక్టుల పరిహారం చెల్లింపులపై మంత్రి ఉత్తమ్ ఆదేశం

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 21 (జనంసాక్షి):** రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ, అటవీ భూముల పరిహారం, పునరావాసం? పునరావాస పునరుద్ధరణ (ఆర్&ఆర్) పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ, అటవీ భూముల పరిహారం, ఆర్&ఆర్ పనుల పురోగతిపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సోమవారం సంబంధిత జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి ఐడీఓసీ కార్యాలయం నుంచి భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, జిల్లా అటవీ శాఖ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, నీటిపారుదల ప్రాజెక్టులకు **మిగతా 3లో**

# వసతిపై కొరవడిన పర్యవేక్షణ

**ఖమ్మం ఏటీడీవో పోస్టు ఖాళీ.. వైరా అధికారికి అదనపు బాధ్యతలు**

**రెండు నెలలుగా ఇదే పరిస్థితి.. 20 రోజులు అధికారి లేకుండానే రెండు డివిజన్లు**

**వసతి గృహాల్లో మెనూ తేడాలు.. విద్యార్థుల మధ్య ఘర్షణలు**

**పర్యవేక్షణ లేకపోవడంతో జవాబుదారీతనంపై ప్రశ్నలు**



**ఖమ్మం, (జనంసాక్షి):** గిరిజన విద్యార్థుల సంక్షేమం, వసతి గృహాల నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ ఉండాల్సిన గిరిజన అభివృద్ధి శాఖలో అధికారుల కొరత సమస్యగా మారింది. ఖమ్మం డివిజన్‌కు కేటాయించిన ఏటీడీవో పోస్టు ఖాళీగా ఉండటంతో వైరా ఏటీడీవోకు అదనపు బాధ్యతలు అప్పగించారు. దీంతో ఇప్పటికే తన డివిజన్ బాధ్యతలు చూసుకుంటున్న అధికారిపై మరో డివిజన్ భారం పడింది. ఫలితంగా ఖమ్మం డివిజన్‌లోని వసతి గృహాలపై పర్యవేక్షణ ఆశించిన స్థాయిలో సాగడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఖమ్మం జిల్లా గిరిజనాభివృద్ధి శాఖ పరిధిలో

**వార్తా లోపలి పేజీలో**

# చేతబడి పేరుతో వృద్ధురాలిపై అమానుషం?

- **చెట్టు ఎక్కించి చిత్రహింసలు.. మేకులు కొట్టినట్లు ఆరోపణలు..**
- **జూలై ఘటన వీడియో వైరల్.. సమగ్ర విచారణకు డిమాండ్..**



**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 21 (జనంసాక్షి)** చేతబడి, దెయ్యం పట్టిందనే మూఢనమ్మకాల పేరుతో ఓ వృద్ధురాలిని చిత్రహింసలకు గురిచేసినట్లు వెలువడిన ఆరోపణలు బూర్గంపహాడ్ మండలం జింకలగూడెంలో కలకలం రేపుతున్నాయి. జూలైలో జరిగినట్లు చెబుతున్న ఈ ఘటనకు సంబంధించిన వీడియో తాజాగా సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో **వార్తా లోపలి పేజీలో**

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి: కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట (జనంసాక్షి):** ప్రజల సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సోమవారం జరుగు ప్రజావాణికి జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా

**వార్తా లోపలి పేజీలో**



# భాస్కర్‌నగర్‌లో గుడుంబా గుప్పుమంటోంది!

- **ప్రశ్నిస్తే బెదిరింపులు.. ఇళ్లపై దాడులకు యత్నాలు.**
- **ఎక్సైజ్ అధికారులు స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని కాలనీవాసుల డిమాండ్..**

**బూర్గంపహాడ్ సెప్టెంబరు 21 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం పారిశ్రామిక వాడ సారపాక పంచాయతీలోని భాస్కర్‌నగర్‌లో గుడుంబా తయారీ, విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయని

**వార్తా లోపలి పేజీలో**

# గిరిజనుల అర్జీలకు సత్వర పరిష్కారం

## ఐటీడీఏ ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్



**భద్రాచలం సెప్టెంబర్ 21 (జనంసాక్షి)** గిరిజన దర్బార్‌లో ఆదివాసీలు సమర్పించిన అర్జీలను పరిశీలించి అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఐటీడీఏ ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్ ఆదేశించారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో వివిధ గ్రామాల నుంచి వచ్చిన గిరిజనుల నుంచి అధికారులు అర్జీలు స్వీకరించారు. ఐటీడీఏ పీఓ బి.రాహుల్ అధికారిక పనుల నిమిత్తం అందుబాటులో లేకపోవడంతో ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్, ఆర్‌సీఓ అరుణకుమారి, ఏడీఎంహెచ్‌వో సైదులతో కలిసి అర్జీలను స్వీకరించారు. అనంతరం వాటిని సంబంధిత శాఖల అధికారులకు పంపించి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. గిరిజనులు పోడు, భూ సమస్యలు, విద్యుత్ సౌకర్యం, సౌర విద్యుత్, స్వయం ఉపాధి రుణాలు, కిరాణా, ఫ్యాన్సీ దుకాణాల ఏర్పాటుకు రుణాలు, ఒంటరి మహిళలు, వితంతువులకు ప్రోత్సాహకాలు, రైతులకు రుణాలు, కళ్యాణలక్ష్మి, పైచదువులకు ఆర్థిక సాయం, దీర్ఘకాలిక వ్యాధులకు ఆర్థిక సహాయం, ఉపాధి శిక్షణ వంటి పలు అంశాలపై అర్జీలు సమర్పించారు. ఈ దర్బార్‌లో 150కుపైగా దరఖాస్తులు అందినట్లు డేవిడ్ రాజ్ తెలిపారు. ప్రతి అర్జీని ప్రత్యేకంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసి, దశలవారీగా అర్హులైన వారికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన అధికారి ఉదయ్‌కుమార్, ఏపీఓ పవర్ వేణు, ఏవో సున్నం రాంబాబు, మేనేజర్, ఆదినారాయణ, మిషన్ భగీరథ ఏఈఈ, హౌసింగ్ ఏఈ హేమంత్‌తో పాటు వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# ఆంధ్రాకు బస్సు సర్వీసులు పెంపు

- **భద్రాచలం డిపో నుంచి విజయవాడ, గుంటూరు, అమలాపురం, భీమవరం రూట్లలో అదనపు సర్వీసులు..**
- **డిపో మేనేజర్ జంగయ్య..**




**భద్రాచలం సెప్టెంబర్ 21 (జనంసాక్షి)** ఆంధ్రప్రదేశ్ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం భద్రాచలం ఆర్టీసీ డిపో నుంచి పలు ప్రాంతాలకు బస్సు సర్వీసులను పొడిగించినట్లు డిపో మేనేజర్ పి. జంగయ్య తెలిపారు. సోమవారం ఆయన ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. విజయవాడకు సూపర్ లగ్జరీ బస్సులు ఉదయం 3.00, 4.20, 5.30 గంటలతో పాటు మధ్యాహ్నం 1.40, 2.10, 3.00 గంటలకు బయలుదేరనున్నాయి. తిరుగు ప్రయాణంలో ఉదయం 7.45, 8.45, 10.00 గంటలకు, రాత్రి 7.00, 7.30, 8.00 గంటలకు సర్వీసులు ఉన్నాయి. గుంటూరుకు డీలక్స్ బస్సులు ఉదయం 8.20 గంటలకు, రాత్రి 8.00 గంటలకు బయలుదేరుతాయి. తిరుగు ప్రయాణంలో ఉదయం 8.10 గంటలకు, సాయంత్రం 4.30 గంటలకు సర్వీసులు నడుస్తాయి. అమలాపురం (కుక్కునూరు, రాజమండ్రి మీదుగా) డీలక్స్ బస్సులు ఉదయం 4.30, 10.30 గంటలకు, ఎక్స్‌ప్రెస్ బస్సు రాత్రి 9.00 గంటలకు బయలుదేరుతుంది. తిరుగు ప్రయాణంలో ఎక్స్‌ప్రెస్ ఉదయం 8.15 గంటలకు, డీలక్స్ బస్సులు సాయంత్రం 4.30, రాత్రి 9.00 గంటలకు నడుస్తాయి. భీమవరం (పాల్వంచ, దమ్మపేట, చింతలపూడి, ఏలూరు మీదుగా) డీలక్స్ బస్సు ఉదయం 6.30 గంటలకు బయలుదేరుతుంది. తిరుగు ప్రయాణంలో ఉదయం 8.00 గంటలకు సర్వీస్ ఉంటుంది. అన్ని సర్వీసులకు రిజర్వేషన్ సౌకర్యం అందుబాటులో ఉందని డిపో మేనేజర్ జంగయ్య తెలిపారు. భద్రాచలం పరిసర ప్రాంతాల ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# వసతిపై కొరవడిన పర్యవేక్షణ



ఆశ్రమ పాఠశాలలు, కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు కలిపి సుమారు 30 సంస్థలు ఉన్నాయి. వీటితో పాటు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల నిర్వహణ కూడా శాఖ పరిధిలోనే ఉంది. వీటి పర్యవేక్షణ కోసం ఖమ్మం, వైరా డివిజన్లుగా విభజించి ఏటీడీవో పోస్టులను ఏర్పాటు చేశారు. ఈ రెండు డివిజన్లను సమన్వయం చేస్తూ జిల్లా స్థాయిలో డిప్యూటీ డైరెక్టర్ పర్యవేక్షణ ఉంటుంది. ఇంతటి విస్తృతమైన బాధ్యతల్లో ఒక డివిజనల్ అధికారి పోస్టు ఖాళీగా ఉండటం శాఖ పనితీరుపై ప్రభావం చూపుతోందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**ఖాళీగా ఖమ్మం ఏటీడీవో పోస్ట్..**

ఖమ్మం డివిజన్ ఏటీడీవోగా పనిచేస్తున్న సత్యవతికి హనుమకొండ జిల్లా డీటీడీవోగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇదే సమయంలో ఖమ్మం డిప్యూటీ డైరెక్టర్‌గా ఉన్న నారి విజయలక్ష్మి హైదరాబాద్‌కు బదిలీ అయ్యారు. దీంతో ఖమ్మం డిప్యూటీ డైరెక్టర్ బాధ్యతలను ఫిరంగి స్వీకరించినప్పటికీ.. ఖమ్మం ఏటీడీవో స్థానాన్ని మాత్రం భర్తీ చేయలేదు. దీంతో వైరా ఏటీడీవో రమేష్‌కు ఖమ్మం ఏటీడీవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఒకవైపు వైరా డివిజన్.. మరోవైపు ఖమ్మం డివిజన్ బాధ్యతలను చూసుకోవాల్సి రావడంతో అధికారిపై పని భారం పెరిగింది.

**20 రోజులు అధికారి లేకుండానే..**

వైరా ఏటీడీవో రమేష్ ఈ నెల ఒకటో తేదీ నుంచి శిక్షణకు వెళ్లారు. 21వ తేదీన తిరిగి విధుల్లో చేరారు. అంటే దాదాపు 20 రోజుల పాటు రెండు డివిజన్లకు పూర్తి స్థాయి ఏటీడీవో అందుబాటులో లేని పరిస్థితి నెలకొంది. జిల్లాలో పని చేస్తున్న ఒక సంక్షేమ అధికారికి ఈ 20 రోజులు ఇన్చార్జి బాధ్యతలు అప్పగించారు. ఇంత విస్తృతమైన పరిధిలోని వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన సమయంలో ఈ పరిస్థితి నెలకొనడంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒక జిల్లా స్థాయి అధికారికి పర్యవేక్షణ బాధ్యత ఎంత ఉంటుందో.. డివిజనల్ స్థాయి అధికారికి కూడా అంతే స్థాయిలో సంస్థల పర్యవేక్షణ బాధ్యత ఉంటుంది. అలాంటప్పుడు ఒక అధికారికి రెండు డివిజన్ల బాధ్యతలు అప్పగించడం వల్ల క్షేత్రస్థాయి పర్యవేక్షణకు ఇబ్బందులు తప్పవనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**ఒకేరోజు.. ఒక్కో మెనూ!**

పర్యవేక్షణ లోపాలకు వసతి గృహాల్లో చోటుచేసుకుంటున్న కొన్ని ఘటనలు ఉదాహరణగా నిలుస్తున్నాయి. జిల్లాలోని గిరిజన వసతి గృహాల్లో విద్యార్థులకు అందించే భోజన మెనూ ఒకే విధంగా ఉండాల్సి ఉన్నప్పటికీ.. ఖమ్మం నగరంలోని కొన్ని వసతి గృహాల్లో ఒకేరోజు ఒక్కో చోట ఒక్కో రకమైన మెనూ అమలవుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందుతోందా? నిర్ణయించిన మెనూ ప్రకారం ఆహారం పెడుతున్నారా? సరుకుల వినియోగం సక్రమంగా ఉందా? అనే అంశాలపై అధికారులు తరచూ తనిఖీలు చేయాల్సి ఉంది. పర్యవేక్షణ తగ్గితే ఇలాంటి అంశాలు బయటకు రావడానికి అవకాశం ఉంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా భోజనం సిద్ధం చేస్తున్నారా? నిర్ణయించిన పరిమాణంలో ఆహారం అందిస్తున్నారా? అన్నది పర్యవేక్షించాల్సిన అధికారుల బాధ్యత.

**విద్యార్థుల ఘర్షణ.. పోలీస్‌స్టేషన్ వరకు**

ఖమ్మం నగరంలోని కళాశాల బాలుర వసతి గృహంలో సీనియర్, జూనియర్ విద్యార్థుల మధ్య ఘర్షణ చోటుచేసుకుని చివరకు పోలీస్‌స్టేషన్ వరకు వెళ్లిన ఘటన కూడా చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారంలో ఓ వార్డెన్‌ను ఐటీడీఏకు సరెండర్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. వసతి గృహాల్లో విద్యార్థుల మధ్య సమస్యలు తలెత్తకుండా వార్డెన్లు, అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని గమనించాలి. సమస్య తీవ్ర రూపం దాల్చిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే.. ముందుగానే గుర్తించి పరిష్కరించడమే పర్యవేక్షణలో కీలకం.

**ఇన్‌చార్జి పాలనతో ఎన్నాళ్లు?**

ఖమ్మం ఏటీడీవో పోస్టును భర్తీ చేయకుండా ఇన్‌చార్జి అధికారితో నెట్టుకురావడం ఎందుకన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఖాళీగా ఉన్న పోస్టులో బాధ్యతలు నిర్వహించేందుకు అర్హత కలిగిన అధికారులు అందుబాటులో ఉన్నప్పటికీ నిర్ణయం తీసుకోకపోవడంపై శాఖ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ పోస్టు కోసం జోన్‌లో సీనియర్‌గా ఉన్న ఒక హెచ్‌డబ్ల్యూఓ గ్రేడ్?1 దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇప్పటివరకు నిర్ణయం తీసుకోలేదని సమాచారం.

**ఎస్సీ శాఖలో అలా.. ఇక్కడ ఇలా!**

సోదర శాఖ అయిన ఎస్సీ సంక్షేమ శాఖలో డివిజనల్ స్థాయి పోస్టులు ఖాళీగా ఉంటే.. అదే జిల్లాలో పనిచేస్తున్న అర్హులైన వసతి గృహ సంక్షేమ అధికారులకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించి పరిపాలన కొనసాగిస్తున్నారని శాఖ వర్గాలు చెబుతున్నాయి. అదే విధంగా గిరిజన అభివృద్ధి శాఖలోనూ ఖాళీగా ఉన్న ఏటీడీవో పోస్టుకు అర్హత ఉన్న స్థానిక అధికారికి బాధ్యతలు అప్పగిస్తే.. రెండు డివిజన్లపై ఒకే అధికారిపై పడుతున్న అదనపు భారం తగ్గడంతో పాటు క్షేత్రస్థాయి పర్యవేక్షణ పెరిగే అవకాశం ఉంటుందని ఉద్యోగ వర్గాలు పేర్కొంటున్నాయి.

**పీవో దృష్టి సారించాల్సిందే**

ఖమ్మం డివిజన్‌లో గిరిజన అభివృద్ధి శాఖకు సంబంధించిన పరిపాలన వ్యవహారాలు సజావుగా సాగాలంటే ఖాళీగా ఉన్న ఏటీడీవో పోస్టుపై ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. వసతి గృహాల్లో విద్యార్థుల భోజనం, వసతి, భద్రత, క్రమశిక్షణ వంటి అంశాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాల్సిన నేపథ్యంలో.. అధికారుల కొరత ప్రభావం పడకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఖాళీ పోస్టును భర్తీ చేయడం లేదా అర్హులైన అధికారికి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించి నిరంతర పర్యవేక్షణకు అవకాశం కల్పించడం ద్వారా సమస్యకు పరిష్కారం చూపాలని వారు కోరుతున్నారు. విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన శాఖలో పర్యవేక్షణే కీలకం. అధికారులు అందుబాటులో లేకపోవడం, ఒకే అధికారిపై రెండు డివిజన్ల భారం వేయడం వల్ల క్షేత్రస్థాయిలో సమస్యలు తలెత్తకుండా ఉన్నతాధికారులు తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# ఆదివాసీల హక్కుల పరిరక్షణకై ఛలో ఐటీడీఏ ముట్టడి విజయవంతం

**భద్రాచలం సెప్టెంబర్ 21 (జనంసాక్షి)**

షెడ్యూల్డ్ ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీల రాజ్యాంగ హక్కుల పరిరక్షణ, దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన ఛలో ఐటీడీఏ–ఆదివాసీ మార్చ్ కార్యక్రమం సోమవారం భద్రాచలంలో విజయవంతంగా నిర్వహించారు. ఏజెన్సీ ప్రాంతంలోని వివిధ మండలాల నుంచి పెద్ద సంఖ్యలో ఆదివాసీలు తరలివచ్చి తమ డిమాండ్లపై నినాదాలు చేశారు. ఏజెన్సీ పరిధిలోని 17,352 చదరపు కిలోమీటర్ల భూభాగంలో ఐటీడీఏ ప్రత్యేకాధికారాలతో సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ ను పునరుద్ధరించాలని, 29 శాఖలకు సంబంధించిన ప్రత్యేక జీవోలకు చట్టబద్ధత కల్పించాలని ఆదివాసీ నాయకులు డిమాండ్ చేశారు. జీవో నంబర్ 3 రద్దు కారణంగా ఏజెన్సీ ప్రాంతంలోని నిరుద్యోగ ఆదివాసీ యువతకు ఉద్యోగ అవకాశాల్లో నష్టం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. 1976లో పార్లమెంటరీ సవరణ లేకుండా కొన్ని వర్గాలను ఎస్టీ



జాబితాలో చేర్చారని పేర్కొంటూ, అక్రమంగా జరిగిన చేరికలను తొలగించాలని కోరారు. దీంతో ఆదివాసీలకు దక్కాల్సిన విద్య, ఉద్యోగ, రాజకీయ అవకాశాలకు నష్టం కలుగుతోందని వారు ఆరోపించారు. అలాగే షెడ్యూల్డ్ ప్రాంతాల్లో పెసా చట్టం ప్రకారం గ్రామసభలకు పూర్తి ప్రాధాన్యం కల్పించాలని, పోడు భూముల సమస్యను పరిష్కరించి అర్హులైన వారికి హక్కు పత్రాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అటవీశాఖ అధికారులు ఆదివాసీలపై వేధింపులు, కేసులు, జరిమానాలు విధించడం నిలిపివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆదివాసీ నాయకులు, సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ఆదివాసీలు పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రధాన డిమాండ్లపై తీర్మానాలు చేశారు.

## భాస్కర్‌నగర్‌లో గుడుంబా గుప్పుమంటోంది!

కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. సమీపంలోని చేలల్లో గుడుంబా తయారు చేసి, కాలనీలో విక్రయాలు సాగిస్తున్నారని, దీనివల్ల యువతతో పాటు పలు కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని వాపోతున్నారు. గుడుంబా విక్రయాలను ప్రశ్నించే కాలనీవాసులు, యువతను కొందరు వ్యాపారులు బెదిరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మీడియా, అధికారులకు సమాచారం ఇస్తే ఇళ్ల వద్దకు వచ్చి దాడులు చేస్తామని హెచ్చరిస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో మహిళలు, చిన్నారులు సాయంత్రం వేళల్లో బయటకు రావాలంటే భయపడే పరిస్థితి నెలకొందని తెలిపారు. ఐటీసీకి పని నిమిత్తం వచ్చే వలస కార్మికులు సాయంత్రం, రాత్రి వేళల్లో గుడుంబా సేవించేందుకు వస్తుండటంతో కాలనీలో అసౌకర్యం పెరుగుతోందని పేర్కొన్నారు. గుడుంబా తయారీ, విక్రయాలపై ఎక్సైజ్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా తగిన చర్యలు కనిపించడంలేదని కాలనీవాసులు ఆరోపించారు. దీంతో గుడుంబా వ్యాపారుల ఆగడాలు మరింత పెరుగుతున్నాయని వాపోయారు.బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి గుడుంబా విక్రయాలను ప్రశ్నించిన వారిని బెదిరిస్తున్న వారిపై వెంటనే కేసులు నమోదు చేసి, గుడుంబా తయారీ, విక్రయాలను అరికట్టాలని భాస్కర్‌నగర్ వాసులు, యువత డిమాండ్ చేశారు.

**- ఎక్సైజ్ సీఐ వివరణ.**

ఈ విషయంపై భద్రాచలం ఎక్సైజ్ సీఐ కృష్ణయ్యను వివరణ కోరగా.. భాస్కర్‌నగర్‌లో ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహిస్తారని, గుడుంబా తయారీ, విక్రయాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## స్వామివారిని దర్శించుకున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్



**భద్రాచలం సెప్టెంబర్ 21 (జనంసాక్షి)**

భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్రస్వామివారిని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి దేవస్థానం తరపున స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

## మారెళ్లపాడు లిఫ్ట్‌కు శ్రీకారం.. భారీగా తరలిరావాలి

### రైతుల చిరకాల స్వప్నం సాకారం కానున్న వేళ ప్రజలకు కాంగ్రెస్ నేత ఓరుగంటి రమేష్‌బాబు పిలుపు..

**అశ్వాపురం సెప్టెంబర్ 21 (జనంసాక్షి):**

మండల రైతుల చిరకాల వాంఛ అయిన మారెళ్లపాడు లిఫ్ట్ కెనాల్ ప్రాజెక్టు ద్వారా తుమ్మలచెరువుకు సాగునీరు అందించే కార్యక్రమానికి ఈ నెల 23న శ్రీకారం చుట్టనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్‌బాబు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మారెళ్లపాడు లిఫ్ట్ కెనాల్ ద్వారా తుమ్మలచెరువుకు నీరు అందడంతో ఆయకట్టు రైతులకు సాగునీటి సమస్యకు పరిష్కారం లభించే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని రైతాంగానికి ఎంతో ప్రాధాన్యమైన సందర్భంగా పేర్కొంటూ రైతులు, రైతు కూలీలు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, వివిధ విభాగాల నాయకులు, మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రమేష్‌బాబు కోరారు.



# భూసేకరణ, ఆర్‌డిఆర్ పనులు వేగవంతం చేయాలి

## ప్రాజెక్టుల పరిహారం చెల్లింపులపై మంత్రి ఉత్తమ్ ఆదేశం

అవసరమైన భూసేకరణ, అటవీ భూముల పరిహారం, ఆర్‌డిఆర్ పనులకు అవసరమైన నిధులను పూర్తిస్థాయిలో విడుదల చేసేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారని తెలిపారు. నీటిపారుదల శాఖకు కేటాయించిన నిధులతో పాటు ఇతర వనరుల నుంచి నిధులను బదిలీ చేసి అవసరమైన మేరకు సమకూర్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు.
2026-27 ఆర్థిక సంవత్సరంలో భూసేకరణ కోసం రూ.6 వేల కోట్ల వరకు నిధులు విడుదల చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే రూ.1,050 కోట్లు, తాజాగా మరో రూ.1,500 కోట్లు కలిపి మొత్తం రూ.2,550 కోట్లు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. విడుదలైన నిధుల్లో అధిక భాగం ఇప్పటికీ అధికారుల ఖాతాల్లోనే ఉండి లబ్ధిదారులకు చేరకపోవడం ఆందోళనకరమని అన్నారు. భూసేకరణ లబ్ధిదారులకు పరిహారం చెల్లింపులను కలెక్టర్లు వేగవంతం చేయాలని ఆదేశించారు. నిధుల కొరత లేదా ఇతర కారణాలతో పరిహారం చెల్లింపులు నిలిచిపోతే సంబంధిత వివరాలను ప్రభుత్వానికి పంపి అదనపు నిధుల కోసం ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. విడుదలైన నిధులను అధికారుల వద్ద ఉంచి పనులను పెండింగ్‌లో పెట్టవద్దని స్పష్టం చేశారు. భూసేకరణ పనులకు ప్రత్యేక అధికారులను నియమించి బాధ్యతలు అప్పగించడంతో పాటు, ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.
నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజినీర్లు రెవెన్యూ అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ భూసేకరణ పురోగతిని ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేయాలని మంత్రి సూచించారు. ఇప్పటికే విడుదలైన రూ.2,550 కోట్లను పూర్తిగా వినియోగించిన అనంతరం అవసరాన్ని బట్టి అదనపు నిధులు విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. భూసేకరణ ప్రక్రియలో రైతుల సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి అన్నారు. కలెక్టర్లు, ఉన్నతాధికారులు రైతులతో నేరుగా చర్చించి స్నేహపూర్వక వాతావరణంలో భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. భూసేకరణ నిబంధనల ప్రకారం జరగాలని, రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా పరిహారం మార్కెట్ విలువకు సాధ్యమైనంత సమీపంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నీటిపారుదల ప్రాజెక్టుల కోసం ముఖ్యమంత్రి బడ్జెట్‌కు అదనంగా ఇతర వనరుల నుంచి నిధులు సమకూర్చి మంజూరు చేస్తున్నందున అధికారులు భూసేకరణను అత్యంత ప్రాధాన్యతతో పూర్తి చేయాలని మంత్రి సూచించారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తయ్యేలోపు పెండ్లిపాకల రిజర్వాయర్ పనులు పూర్తయ్యేలా అవసరమైన భూసేకరణను ప్రాధాన్యతతో చేపట్టాలని ఆదేశించారు. భూసేకరణకు సంబంధించి సమస్యలు ఎదురైతే హైదరాబాద్‌లోని భూసేకరణ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ఇప్పటికే అవార్డులు జారీ చేసిన భూములకు సంబంధించిన పరిహారం చెల్లింపులను మొదటి ప్రాధాన్యతగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అవార్డు జారీ చేసిన తరువాత కూడా ఎక్కువ కాలం పరిహారం అందకపోతే ప్రజల్లో అసంతృప్తి పెరగడంతో పాటు అధిక పరిహారం కోసం డిమాండ్లు పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. నీటిపారుదల ప్రాజెక్టుల పెండింగ్ భూసేకరణపై ప్రతి వారం సమీక్ష నిర్వహించి పనులను వేగవంతం చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు భూసేకరణ, ఆర్‌డిఆర్ పనులకు సంబంధించి సుమారు రూ.3,101 కోట్ల విలువైన పనులను గుర్తించగా, రూ.2,504 కోట్ల మేర నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. పరిహారం నేరుగా రైతులకు చేరేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకుని భూసేకరణ ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కొన్ని ప్రాంతాల్లో భూముల ధరలు పెరగడంతో అధిక పరిహారం కోరుతున్న కారణంగా కొంత ఆలస్యం జరుగుతోందని తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## చేతబడి పేరుతో వృద్ధురాలిపై అమానుషం?

అమానుష ఘటన వెలుగులోకి వచ్చింది.
స్థానికుల వివరాల ప్రకారం.. జింకలగూడెంకు చెందిన ఎస్.కె. శకీనాబి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. ఆమెకు దెయ్యం పట్టిందని, ప్రత్యేక పద్ధతుల్లో దెయ్యాన్ని వదిలిస్తే ఆరోగ్యం మెరుగుపడుతుందనే మూఢనమ్మకంతో కొందరు ఆమెను చెట్టు ఎక్కించి ఇబ్బందులకు గురిచేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా ఆమె శరీరానికి మేకులు కొట్టినట్లు కూడా స్థానికంగా ప్రచారం జరుగుతోంది. వృద్ధురాలిపై ఇలాంటి అమానుష చర్యలకు పాల్పడినట్లయితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. వైరల్‌గా మారిన వీడియోలోని దృశ్యాలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, ఘటన వెనుక ఉన్న వ్యక్తులను గుర్తించాలని కోరుతున్నారు. ఈ ఘటన తమ దృష్టికి వచ్చిందని, అయితే ఇప్పటివరకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు. వీడియోలోని దృశ్యాలు, ఘటన జరిగిన పరిస్థితులు, వృద్ధురాలి వాంగ్మూలం తదితర అంశాలపై సమగ్ర విచారణ జరిగితేనే అసలు వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. బాధిత వృద్ధురాలికి రక్షణ కల్పించి, మూఢనమ్మకాల పేరుతో ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# గణనాథుడి సన్నిధిలో మహా అన్నదానం

**- ఆకలి తీర్చడమే అత్యున్నత సేవ.. ఎస్సై మేడా ప్రసాద్.**

**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 21 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని గౌతమీపురం జి.సి.ఏ. యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పెరుమళ్ళ దారుగ, సంధ్య దంపతుల సహకారంతో భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై మేడా ప్రసాద్ భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణనాథుడి సన్నిధిలో అన్నదానం చేయడం పవిత్రమైన సేవ అన్నారు. ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం కంటే గొప్ప సేవ మరొకటి లేదని పేర్కొన్నారు. భక్తితో పాటు సేవాభావాన్ని పెంపొందించుకోవాలని, ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో మానవతా విలువలను పెంచుతాయని అన్నారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ సేవా కార్యక్రమాలకు ముందుకొస్తున్న జి.సి.ఏ. యూత్ సభ్యులను ఎస్సై అభినందించారు. గణేష్ ఉత్సవాల్లో భక్తి కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.





# మా భూములను రక్షించండి అంటూ ఎస్పీకి ఫిర్యాదు

**○అడ్డొస్తే ట్రాక్టర్ తొక్కిస్తా..**
**○భూ కబ్జాదారులతో ప్రాణ హామి ఉందన్న బాధితులు**
**○కోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ ఆగని అక్రమ నిర్మాణ పనులు..**

**మునుగోడు, సెప్టెంబర్ 21 (జనంసాక్షి):**
మునుగోడు మండల పరిధిలోని కొంపెల్లి గ్రామానికి చెందిన నామోజు సుశీల సోమవారం నల్లగొండ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం.. నామోజు సుశీల భర్త సత్తయ్య (68) పేరిట మునుగోడు మండలం కొంపెల్లి గ్రామంలోని సర్వే నంబర్ 156ఆ/3లో రెండు ఎకరాల వారసత్వ పట్టా భూమి ఉందన్నారు. సెప్టెంబర్ 20న అదే గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకులు మరియు రియల్ ఎస్టేట్ వ్యాపారి , తమ పట్టా భూమిలోకి అక్రమంగా ప్రవేశించి ట్రాక్టర్‌తో వరి పంటను దున్ని ధ్వంసం చేశారని ఆరోపించారు. అలాగే విద్యుత్ మోటర్ స్టార్టర్, సర్వీస్ వైర్‌ను తీసుకెళ్లారని తెలిపారు. ఈ ఘటనను అడ్డుకునేందుకు ప్రయత్నించిన తనను, తన కోడళ్లు లక్ష్మిభవానీ, జ్యోతిలను ట్రాక్టర్‌తో తొక్కించి చంపుతామని బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. తాము నూతనంగా నిర్మించుకుంటున్న ఇంటిని సైతం కూల్చివేస్తామని వాట్సాప్ గ్రూపులో బెదిరింపులకు పాల్పడినట్లు తెలిపారు. ఈ ఘటనపై సెప్టెంబర్ 20న మునుగోడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ, తాము ఇచ్చిన ఫిర్యాదికి బదులుగా మరో ఫిర్యాదు రాయించి తీసుకున్నారని సుశీల ఆరోపించారు. సెప్టెంబర్ 21న జేసీబీ



సహాయంతో తమ పట్టా భూమిలోకి తిరిగి ప్రవేశించి అక్రమ నిర్మాణ పనులు చేపట్టేందుకు ప్రయత్నించినట్లు తెలిపారు. గతంలో ఫిబ్రవరి 27న కూడా తమ పట్టా భూమిలోకి అక్రమంగా ప్రవేశించి గడ్డివామును తగలబెట్టారని, దీనిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన తన కోడలిపై దాడి చేసి గాయపరిచారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ ఘటనపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఈ సంఘటనలతో భయాందోళనకు గురైన తన భర్త సత్తయ్య పక్షవాతానికి గురయ్యారని సుశీల తెలిపారు. అనంతరం నల్లగొండ జిల్లా సివిల్ కోర్టును ఆశ్రయించగా, ఆగస్టు 7, 2026న సర్వే నంబర్ 156ఆ/3లోని రెండు ఎకరాల భూమికి ఇంజక్షన్ ఆర్డర్ మంజూరైందని తెలిపారు. ఈ భూమి విషయమై గతంలో తహసీల్దార్, ఆర్డీవో, కలెక్టర్‌లకు కూడా ఫిర్యాదులు చేసినట్లు పేర్కొన్నారు. కోర్టు మంజూరు చేసిన ఇంజక్షన్ ఉత్తర్వులను ఉల్లంఘించి తమ భూమిలోకి ప్రవేశించి పంటను ధ్వంసం చేయడం, విద్యుత్ పరికరాలను ఎత్తుకెళ్లడం, తమను చంపుతామని బెదిరించడం వల్ల తమకు ప్రాణహాని ఉందని సుశీల ఆవేదన వ్యక్తం చేశారు. తమకు రక్షణ కల్పించి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

హాజరు కావాలని అన్నారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా, మండల స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. ప్రజావాణి పోర్టల్‌లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు.కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు.ముఖ్యంగా రాష్ట్ర ప్రజావాణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు.ప్రతి అధికారి తమ లాగిన్ లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, లేనియెడల వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ప్రజలు పెట్టుకున్న అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.మండల స్థాయిలో ప్రారంభమైన ప్రజావాణికి అన్ని శాఖల మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు.మండల స్థాయి సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని పేర్కొన్నారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్యలకి, రెవిన్యూ కి సంబందించి 56 దరఖాస్తులు, డిపిఓకు 4, డిడబ్ల్యూఓకు 7, మున్సిపల్ శాఖకు 4, ఆర్డిఓలు 6, మిగిలిన 21 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 98 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని అన్నారు.అనంతరం కోదాడ జాబ్ మేళాలో పనిచేసిన అదనపు కలెక్టర్, డిఆర్ఓ, జడ్పి సీఈవో, జిఎం ఇండస్ట్రీస్, డిపిఓ, డిపిఆర్ఓ, డిఐఈఓ, ఫైర్, ట్రాన్స్పోర్ట్, మున్సిపల్ కమిషనర్, ఆర్డీవోలు సంబంధిత శాఖల అధికారులను, సిబ్బందికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.హరిసింగ్,డిఆర్ఓ ప్రేమ్ రాజ్, జిల్లా పరిషత్ సీఈఓ శిరీష, డిఆర్డిఓ పిడి సన్యాసయ్య, డిఎంహెచ్వో డాక్టర్ వెంకటరమణ, డిఏఓ శ్రీధర్ రెడ్డి, డిఎస్ఓ మోహన్ బాబు, డిడబ్ల్యూఓ నరసింహారావు, మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి , జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు కోతలను,లో వోల్టేజీ సమస్యలను నివారించాలి

### రైతులకు నిరంతరాయంగా విద్యుత్తు ఇవ్వాలి..

### సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి సి.వై పుల్లయ్య , పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య డిమాండ్

**తిరుమలాయపాలెం సెప్టెంబర్ 21 (జనంసాక్షి)**

కేంద్రంలోని మోదీ ప్రభుత్వం డిజిటల్ లావాదేవీల పేరుతో సామాన్య ప్రజలు, చిరు వ్యాపారులపై యు పి ఐ ఛార్జీల భారం మోపడాన్ని విరమించుకోవాలని సిపిఐ ( ఎంఎల్) మాసు లైన్ ( ప్రజా పంథా ) ఖమ్మం జిల్లా కార్యదర్శి సి వై పుల్లయ్య, పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య పాల్గొని మాట్లాడుతూ కేంద్రలో ఉన్న మోడీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తుందన్నారు. భవిష్యత్తు అంతా డిజిటల్ మయం, క్యాష్‌లెస్ ఎకానమీ" అని గొప్పలు చెప్పిన కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు ఫోన్ పే, గూగుల్ పే వంటి యూపీఐ చెల్లింపులపై ఛార్జీలు విధించి ప్రజలను నిలువునా దోపిడీ చేస్తోందని మండిపడ్డారు. రూ.2,000 వరకు వసూళ్లు లేవని చెబుతున్నప్పటికీఅంతిమంగా అది ప్రజలు మరియు చిరు వ్యాపారులపై తీవ్ర ఆర్థిక భారంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒత్తిళ్లకు తలొగ్గి కేంద్ర ప్రభుత్వం ఇలాంటి ప్రజావ్యతిరేక నిర్ణయాలు తీసుకోవడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. ఒకవైపు బడా కార్పొరేట్లకు లక్షల కోట్ల రూపాయల రాయితీలు ఇస్తూ, మరోవైపు సామాన్యులపై పన్నులు, ఛార్జీల పేరుతో భారం మోపడం దుర్మార్గమన్నారు. తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే అన్ని వర్గాల ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, క్యూబా గాజా ప్రజలకు సంఘీభావంగా భగత్సింగ్ 119వ జయంతి సభను సెప్టెంబర్ 29వ తేదీన ఖమ్మంలో జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్నామని ఈ సభను జయప్రదం చేయాలని వారు కోరారు. అదేవిధంగా పాలే డివిజన్లో పిడిఎస్యు ,పి వై ఎల్, పిఓడబ్ల్యు ఆధ్వర్యంలో గ్రామాలలో విద్యాసంస్థలలో భగత్ సింగ్ జయంతి సభలను నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు.

జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే స్థాపించిన సత్యశోధకు సమాజం స్ఫూర్తితో కుల పీడన కుల వ్యవస్థకు వ్యతిరేకంగా కులాంతర వివాహాలు చేసుకున్న వారిని సన్మానించడం కోసం పాలేరు డివిజన్లో సభను నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు.

తిరుమలయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో రాయల వెంకటనారాయణ భవనంలో డివిజన్ నాయకుడు బానోతు శంకర్ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు. రేపాకుల శివలింగం, కమ్మ కోమటి నాగేశ్వరరావు, తిమ్మిడి హనుమంతరావు, సోమనపల్లి వెంకటేశ్వర్లు, యడ్లపల్లి నవీన్, పులుగుజు వెంకటస్వామి,అరెంపల వెంకన్న, రెంటాల యాదగిరి, పగిడి కత్తుల రామదాసు, చిర్రా బిక్షం, ఎడ్లపల్లి ఉపేందర్, కొత్తపల్లి శివయ్య తదితరులు పాల్గొన్నారు




# విద్యార్థుల ఆరోగ్యానికి స్వచ్ఛజలం




- పి ఎస్ ఆర్ ట్రస్టు ద్వారా పాలేరు నియోజకవర్గంలో ఇప్పటికే 22 ఏర్పాటు..
- వంద మందికి పైగా విద్యార్థులు ఉన్న ప్రతి పాఠశాలలో ఏర్పాటే లక్ష్యం..
- మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి..
- ఎం.వెంకటాయపాలెం పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం..

**ఖమ్మం రూరల్, సెప్టెంబరు 21(జనంసాక్షి)**

ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని పీఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాలేరు నియోజకవర్గంలో మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఖమ్మం రూరల్ మండలం లోని ఎం.వెంకటాయ పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండ మాల్ల. శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తుంబూరు దయా కర్‌రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఇప్పటికే 22 మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేశామని, వంద మందికిపైగా విద్యార్థులు ఉన్న ప్రతి పాఠశాలలో ప్లాంట్ ఏర్పాటు చేయడమే లక్ష్యమన్నారు. త్వరలో పాలేరు నియోజకవర్గంలో విద్యార్థులకు అల్పాహార పథకం కూడా అందుబాటులోకి రానుందని తెలిపారు. పేద విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించేందుకు పీఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా చర్యలు తీసుకుంటు న్నట్లు చెప్పారు.ప్లాంట్‌ను విద్యార్థినితో రిబ్బన్ కటింగ్ చేయించి, అనంతరం విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించి వారి సమస్యలను తెలుసుకున్నారు. పాఠశాలలో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావా లని సూచించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోట వీరభద్రం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కళ్లెం వెంకటరెడ్డి, గ్రామ సర్పంచ్ వేగనాటి విజయకుమార్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షురాలు మందపల్లి నాగమణి, ఉప సర్పంచ్ కోళ్లపూడి సుమతి,ఏఎంసి డైరెక్టర్ పంతులు నాయక్, మాజీ సర్పంచ్ తుమ్మల సురేష్,పోలేపల్లి సర్పంచ్ మహేష్, లింగ శ్రీనివాసరావు,మందటి వెంకటరమణ, అజ్మీర అశోక్, గునిగంటి సురేష్, స్థానిక నాయకులు బేతంపూడి రాయుడు, మునిగంటి నరసింహారావు,పాపిట్ల శ్రీను, కొమ్ము నాగేశ్వరరావు, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న కుటుంబాలకు 'శీనన్న' భరోసా

### రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చొరవతో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

### పేదల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న మంత్రి: తుంబురు దయాకర్ రెడ్డి

**తిరుమలాయపాలెం సెప్టెంబర్ 21(జనంసాక్షి)**



ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తూ, వారి వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించేందుకు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు ప్రత్యేక చొరవ చూపుతున్నారని ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జి తుంబురు దయాకర్ రెడ్డి అన్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చొరవతో తిరుమలాయపాలెం మండలం లో వివిధ గ్రామాలకు చెందిన 114 మంది లబ్ధిదారులకు మంజూరైన సుమారు 35 లక్షల 56 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఖమ్మం క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. తుంబురు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా తుంబురు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారికి వైద్యపరంగా ఎంతో భరోసా కలుగుతోందని తెలిపారు. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావిస్తూ, ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా నిలవాలనే సంకల్పంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు పనిచేస్తున్నారని పేర్కొన్నారు."పేద ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా నిలవాలన్నదే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లక్ష్యం. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అవసరమైన సహాయం అందేలా క్యాంప్ కార్యాలయం నిరంతరం పనిచేస్తుంది" అని తుంబురు దయాకర్ రెడ్డి అన్నారు.సీఎంఆర్ఎఫ్ ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం అనేక కుటుంబాలకు వైద్య చికిత్స సమయంలో ఎంతో ఉపయోగకరంగా ఉంటోందని, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొప్పుల అశోక్, మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్, కాంగ్రెస్ జిల్లా కమిటీ కార్యదర్శి ఉన్నం రాజశేఖర్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, బోల్లి కొండ రాజశేఖర్ గుమ్మడి దేవ బిక్షం కొప్పుల రాంరెడ్డి నంద్యాల శ్యాంసుందర్ రెడ్డి మద్దులపల్లి డైరెక్టర్ జడల నగేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిమెట్ల వెంకట్ కాంగ్రెస్ నాయకులు బత్తుల రవికుమార్, గుగ్గిళ్ల అంబేద్కర్, కర్నాటి రాజేంద్రప్రసాద్, కట్కూరి శ్రీనివాస్ రెడ్డి, మోరపాక నాగయ్య నునావత్ అశోక్ జడల రమేష్, ఫయాజ్, పుసులూరి సురేష్, అనిల్ రెడ్డి, సంఘ బత్తుల సుమన్ రెడ్డి, నందిపాటి మల్లికార్జున్ అంగిరేకుల సతీష్ లంజపల్లి శ్రీనివాస్, పొట్ల కిరణ్, గుగులోత్ సురేష్, షకీల్ పాషా, గోళ్ళ లింగన్న, తిమ్మిడి వెంకట్, సోమనబోయిన మహేష్, తవడబోయిన కృష్ణ, గూగులోత్ వీరన్న, అనిల్, షేక్ సైదా, ఇమామ్, కరీం, నల్లబెల్లి లింగన్న, జాల కిరణ్ తదితరులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కల్లూరు మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజల సహకారం అవసరం

## ట్రేడ్ లైసెన్స్, భవన నిర్మాణ అనుమతులు తప్పనిసరి : మున్సిపల్ కమిషనర్ జి. సాయి కృష్ణారెడ్డి




**కల్లూరు, సెప్టెంబర్ 21(జనంసాక్షి)**
కల్లూరు మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజలందరూ బాధ్యతగా వ్యవహరించి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ జి. సాయి కృష్ణారెడ్డి కోరారు. సోమవారం మున్సిపాలిటీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, డ్రైనేజీ తదితర సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు ప్రజల సహకారం అవసరమని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి ఇంటి యజమాని ఇంటి పన్నును సకాలంలో చెల్లించాలని, అలాగే మున్సిపాలిటీ ద్వారా సరఫరా అవుతున్న తాగునీటికి సంబంధించిన నీటి కొళాయి బిల్లులను కూడా నిర్ణీత సమయంలో చెల్లించాలని కమిషనర్ సూచించారు. ప్రజలు చెల్లించే పన్నులు, బిల్లుల ద్వారా సమకూరే ఆదాయం మున్సిపాలిటీ అభివృద్ధి కార్యక్రమాలకు, ప్రజలకు అందించే మౌలిక సేవలకు ఉపయోగపడుతుందని తెలిపారు. పన్నులు, నీటి బిల్లులు చెల్లించకుండా బకాయిలు ఉంచే వారిపై మున్సిపల్ నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరి**
మున్సిపాలిటీ పరిధిలో వివిధ రకాల వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యాపారులు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ పొందాలని కమిషనర్ సూచించారు. లైసెన్స్ లేకుండా వ్యాపార కార్యకలాపాలు నిర్వహించడం, గడువు ముగిసిన లైసెన్స్‌తో వ్యాపారం కొనసాగించడం చేయరాదన్నారు. నిబంధనలు పాటించని వ్యాపార సంస్థలపై మున్సిపల్ చట్ట నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా ఇళ్లు, వాణిజ్య భవనాలు నిర్మించుకునే వారు ముందుగానే బిల్డింగ్ పర్మిషన్ పొందాలని కమిషనర్ సూచించారు. మున్సిపల్ అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టడం, అనుమతించిన ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మాణాలు చేయడం వంటివి చేయరాదని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించే నిర్మాణాలపై మున్సిపల్ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి సహకరించాలని కమిషనర్ కోరారు. ఇళ్లలో ఉత్పత్తయ్యే తడి, పొడి చెత్తను వేర్వేరుగా పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని సూచించారు.రోడ్లపై, డ్రైనేజీల్లో, కాలువల్లో చెత్త వేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఖాళీ స్థలాల్లో చెత్త పేరుకుపోకుండా సంబంధిత స్థల యజమానులు చర్యలు తీసుకోవాలని, నీరు నిల్వ ఉండే ప్రదేశాలను తొలగించి దోమల నివారణకు సహకరించాలని తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధి కేవలం మున్సిపల్ సిబ్బంది బాధ్యత మాత్రమే కాదని, ప్రజల భాగస్వామ్యంతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని కమిషనర్ పేర్కొన్నారు. ప్రజలు ఇంటి పన్నులు, నీటి బిల్లులు సకాలంలో చెల్లించడం, ట్రేడ్ లైసెన్సులు పొందడం, భవన నిర్మాణాలకు ముందస్తు అనుమతులు తీసుకోవడం, పారిశుద్ధ్య నిబంధనలు పాటించడం వంటి అంశాల్లో మున్సిపాలిటీకి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.మన మున్సిపాలిటీ ? మన బాధ్యత అనే భావనతో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి కల్లూరు మున్సిపాలిటీ అభివృద్ధికి భాగస్వాములు కావాలని మున్సిపల్ కమిషనర్ జి. సాయి కృష్ణారెడ్డి కోరారు.



# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

**ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 21( జనంసాక్షి)**
స్వచ్ఛతా హి సేవ 2026 , మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని.. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి..వాటిని పరిరక్షించాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖమ్మం రీజినల్ మేనేజర్ ఎం రామమూర్తి పిలుపునిచ్చారు.. సోమవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని జెడ్పి ఎస్బిఐ బ్యాంక్ బ్రాంచ్ ఆవరణలో బ్యాంక్ మేనేజర్ షేక్ ఇబ్రహీం నేతృత్వంలో మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలను నాటి మాట్లాడారు.. వచ్చేనెల రెండవ తేదీన జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా, స్వచ్ఛ భారత్ దివస్ లో భాగంగా మన పరిసర ప్రాంతాల్ని పరి శుభ్రంగా ఉంచుకుంటూనే పర్యావరణ పరిరక్షణకు మనందరం పాటుపడాలని ఆయన పేర్కొన్నారు..అదేవిధంగా అక్టోబర్ 2వ తేదీన గాంధీ జయంతి నీ పురస్కరించుకొని స్వచ్ఛ భారత్ దివస్‌గా పాటిస్తారని, స్వచ్ఛత హి సేవ 2026 కార్యక్రమంలో భాగంగా ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు.. ప్రస్తుతం మొక్కలు నాటే కార్యక్రమంలో అనేకమంది యువత, ప్రజలు ఉత్సాహం చూపాలని తమ జన్మదినోత్సవాలు ఇతర వేడుకలలో సందర్భంగా ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి వాటిని పరిరక్షించినప్పుడే ఆరోగ్య సమాజాన్ని నిర్మించిన వారమవుతామని ఆయన ఉద్ఘాటించారు.. అనంతరం బ్యాంకు మేనేజర్ షేక్ ఇబ్రహీం మాట్లాడుతూ... ప్రతి ఎస్బిఐ బ్యాంక్ ఉద్యోగి తమ వేడుకలు సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు బ్యాంక్ ఆవరణలలో తమ గృహ సముదాయాల వద్ద మొక్కలు నాటి ఆకు పచ్చని ప్రపంచానీగా తీర్చిదిద్దుతూ...పర్యావరణాన్ని కాపాడుదామని ఆయన పిలుపునిచ్చారు.. కార్యక్రమంలో చీఫ్ మేనేజర్లు రాంభరన్, శ్రీలక్ష్మి, బ్యాంకు సిబ్బంది ఎస్బిఐ బ్యాంకు ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపం వద్ద ఘనంగా అన్నదానం

## ప్రారంభించిన ఎస్సై కూచిపూడి జగదీష్

**తిరుమలాయపాలెం సెప్టెంబర్ 2 1(జనసాక్షి)**
మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నయనానందకరంగా సాగుతున్నాయి. ఈ ఉత్సవాలలో భాగంగా గ్రామంలోని చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్ చైర్మన్ సామర్ల సునీల్ ఆధ్వర్యంలో అత్యంత భక్తిభావంతో ప్రతిష్టించిన గణేష్ మండపం వద్ద ఆదివారం ఒక ఆదర్శవంతమైన సేవా కార్యక్రమం చోటుచేసుకుంది. ప్రముఖ దాతలు రాయింఢ్ల వెంకన్న – కృష్ణవేణి దంపతులు తమ కుమారునికి ప్రభుత్వ ఉద్యోగం లభించిన సంతోషకరమైన సందర్భాన్ని పురస్కరించుకుని, వినాయకుడి దయతోనే ఇది సాధ్యమైందనే కృతజ్ఞతా భావంతో భక్తజనులందరికీ భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ అన్నదాన మహోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తిరుమలాయపాలెం స్థానిక సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్సై) కూచిపూడి జగదీష్ రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించి దాతల ఉదారత్వాన్ని అభినందించారు.ఈ సందర్భంగా ఎస్సై కూచిపూడి జగదీష్ మాట్లాడుతూ.. ఇంట్లో ఒక మంచి శుభకార్యం జరిగినప్పుడు వృథా ఖర్చులకు పోకుండా, ఇలా దైవసన్నిధిలో వందలాది మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేయడం రాయింఢ్ల వెంకన్న కుటుంబ సభ్యుల సంస్కారానికి, సేవా గుణానికి నిదర్శనమని కొనియాడారు. ఉద్యోగం సాధించిన వారి కుమారుడికి ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. దాతల కుటుంబ సభ్యులు జగదీష్, నికితలు ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని అన్నదాన నిర్వహణలో భాగస్వాములయ్యారు. భక్తులకు ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, క్రమశిక్షణతో కూడిన ఏర్పాట్లు చేసి స్వయంగా వడ్డించారు. చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దల సమన్వయంతో అన్నదాన కార్యక్రమం అత్యంత వైభవంగా, విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ గ్రామ సర్పంచ్ కామల్ల సువార్త వార్డు సభ్యులు పులుగుజ్జు ఉపేంద్రమ్మ పసలాది ముత్తయ్య పప్పుల ఉపేందర్ జాల ఉమేష్ పప్పుల చిన్న ఉపేందర్ నాగటి సురేష్ దొండేటి నిర్మల్ రావు సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను నిర్సుల వెంకటేశ్వర్లు పప్పుల చందన్ గుడివాడ నవీన్ గంటల రాము తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లోని సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**కల్లూరు సెప్టెంబర్ 21(జనం సాక్షి)**
కల్లూరు మండలం , మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం జరిగిన ప్రజావాణి లోఎంపీడీవో కు సిపిఎం పార్టీ డివిజన్ కార్యవర్గ సభ్యులు పస్నీర్ కృష్ణార్జున్ రావు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది . ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలి .ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి . సర్దుబాటు పేరుతో ఉపాధ్యాయులను బదిలీ చేసే ప్రక్రియను ఆపాలి.పాఠశాలల్లో ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేసి మంచినీటి సరఫరా చేయాలి. అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు యూనిఫామ్స్ వెంటనే అందించాలి. అయిదవ తరగతి పిల్లలకు ఇంగ్లీషు వర్క్ బుక్స్, లెక్కల పుస్తకాలు వెంటనే అందించాలి. వంటగదిలేని పాఠశాలల్లో వెంటనే వంట గదులు ఏర్పాటు చేయాలి. బాలికల ఉన్నత పాఠశాలకు సోలార్ పెన్సిల్ ఏర్పాటు చేయాలి బాలికల ఉన్నత పాఠశాలలో అందరికీ సానిటరీ పాడ్స్ అందుబాటులో ఉంచాలి. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. అన్ని పాఠశాలలకు కొత్త ఉపాధ్యాయులను నియమించాలి . అని కోరుతూ తదితర డిమాండ్లతో వినతిపత్రం సమర్పించినట్లు కృష్ణార్జున రావ్ తెలిపారు .ఈ కార్యక్రమంలో ఐద్వా సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి తస్నీరు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# జన గణనలో బిసి కుల గణన చేయాలి:తాటి వెంకటేశ్వర్లు




**ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 21 ( జనంసాక్షి)**
కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న జన గణనలో బిసి కుల గణనను ప్రత్యేకంగా నిర్వహించి ప్రతి బిసి కులానికి ప్రత్యేక యూనిక్ కోడ్ను కేటాయించాలని బిసి హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం బైపాస్ రోడ్డులోని గిరిప్రసాద్ భవన్లో రావుల హన్మంతరావు అధ్యక్షతన బిసి సబ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో తాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బిసిల జనాభా ప్రాతిపదికన బడ్జెట్లో నిధులు ప్రతిపాదించడంతో పాటు విద్య, ఉద్యోగాలు చట్టసభల్లో తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరారు. దేశ వ్యాప్తంగా బిసిలు సాగించిన అనేక ఉద్యమాలు, పోరాటాల నేపథ్యంలో జనగణనలో కుల గణన చేపడతామని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సాక్షిగా హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఇచ్చిన హామీని విస్మరించి బిసిలను వంచించే ప్రయత్నం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన హౌజ్ హోల్డర్స్ ప్రశ్నావళిలో కులగణనకు స్పష్టమైన ప్రస్తావన లేకపోవడం దుర్మార్గమన్నారు. ప్రశ్నావళిలో ఎస్సి, ఎస్టి, ఇతరులు అనే విభాగాలు మాత్రమే ఉండడంతో బిసి జనాభా వెలుగులోకి వచ్చే అవకాశం లేదన్నారు. ప్రతి బిసి కులానికి ప్రత్యేక గుర్తింపు యూనిక్ కోడ్ కేటాయించి శాస్త్రీయ ప్రణాళికబద్ధమైన పద్ధతిలో జనగణన చేపట్టాలని కోరారు. బిసిల జనాభా లెక్కలు అందుబాటులోకి వస్తే జనాభా ప్రాతిపదికన బడ్జెట్లో నిధులు, అభివృద్ధి –సంక్షేమ కార్యక్రమాల్లో తగిన వాటా వచ్చే అవకాశం ఉంటుందన్నారు. విద్య, ఉద్యోగ రంగాలతో పాటు చట్ట సభల్లోనూ బిసిలకు జనాభా ప్రాతిపదికన తగిన ప్రాధాన్యత కల్పించాలన్నారు. జనగణన ప్రశ్నావళిలో బిసిలకు ప్రత్యేక కాలం ఏర్పాటు చేసిన –తర్వాతే దేశ వ్యాప్తంగా జనగణన ప్రక్రియ చేపట్టాలన్నారు. లేని పక్షంలో రాజకీయాలకు అతీతంగా బిసిలంతా సంఘటితమై –ఉద్యమిస్తామన్నారు. అక్టోబర్ 21, 22 తేదీలలో హైదరాబాద్లో బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర మహాసభలను –నిర్వహించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 10 వరకు సభ్యత్వ నమోదు, గ్రామ కమిటీల ఎన్నికలు, అక్టోబర్ 12 నుంచి 30 వరకు మండల మహాసభలను నిర్వహించనున్నట్లు తెలిపారు. నవంబర్ ఒకటిన ఖమ్మంలో జిల్లా మహాసభలను –నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు మేకల శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు శింగు –నర్సింహారావు, జిల్లా ఉపాధ్యక్షులు పగడాల మల్లేష్, కోశాధికారి గాదె లక్ష్మి నారాయణ, సహాయ కార్యదర్శి ఆకెన పవన్ పాల్గొన్నారు.

## హనుమాన్ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో

# భక్తులకు అన్నదానం







**కల్లూరు సెప్టెంబర్ 21(జనంసాక్షి)**
కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని ఎల్లంకి ఎస్టేట్ కాలనీ సమీపాన హనుమాన్ యూత్,గణేష్ ఉత్సవ కమిటీఆధ్వర్యంలో వినాయక చవితి పర్వదినం సందర్భంగా ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు . వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన మండపంలో శోభాయమానంగా కొలువైన విగ్నేశ్వరుని నవరాత్రి ఉత్సవాలు భక్తుల ఆగరాభిమానాలతో ఎనిమిది రోజులుగా మహిళల కోలాటం నృత్యాలు, చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రేక్షకులను అలరిస్తూఅంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి.వారం రోజులుగా విశేష పూజలతో కొనసాగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు సందర్భాన్ని పురస్కరించుకొని బొల్లం రామారావు లక్ష్మి దంపతులు, నోముల రాటాలు ఝాన్సీ, దంపతులు, అమ్మిక శివకృష్ణ రాధా, పానగళ్ళ సత్యనారాయణ ఉష, అమ్మిక వెంకటేశ్వర్లు నాగేశ్వరి, బజ్జూరి గోపాలకృష్ణ కుమారి, మిద్దె నాగరాజు లక్ష్మి, బెల్లంకొండ శ్రీకాంత్ నాగమణి, బండి రవి వసంత దంపతులు పీటలపై కూర్చొని అత్యంత భక్తిశ్రద్ధలతో వినాయకునికి సాంప్రదాయ బద్దంగా వివిధ రకముల పుష్పములు, పత్రములు, పండ్లు, పసుపు, కుంకుమ, అక్షింతలతో, పూజలు నిర్వహించారు. పొంగలి పులిహోర, ఉండ్రాళ్ళు నైవేద్యంగా సమర్పించారు. ధూప దీపములతో అర్చకులు సౌమిత్రి రామాచార్యుల ఆధ్వర్యంలో వేదమంత్రాలతో, సాంప్రదాయ బద్దంగా అష్టోత్తర శతనామావళి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల మండపాని 18 వ వార్డు కౌన్సిలర్ పెదకంటి రామకృష్ణ, నాయకులు కోటికలపూడి కళ్యాణ్ కిషోర్, పలువురు ప్రముఖులు సందర్శించి విగ్నేశ్వరుని దర్శించుకుని గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం హనుమాన్ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని పుర ప్రముఖులు, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, మహిళల భక్త బృందంతో కలిసి ప్రారంభించారు. సుమారు 500 మంది భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లంకి ఎస్టేట్ హనుమాన్ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు బొల్లం రామారావు, విగ్రహ దాత అంబిక శివకృష్ణ రాధా దంపతులు నోముల రామకృష్ణ మాధవి బొల్లం మల్లికార్జున్ పూజ దంపతులు, బొల్లం లక్ష్మణరావుధనలక్ష్మి దంపతులు, బొల్లం అవినాష్ నన్నే బోయిన వెంకటేశ్వరరావు, మిద్దె శివయ్య లక్ష్మి దంపతులు., రేసు వెంకన్న అనిత దంపతులు ఆమ్మిక కృష్ణ, బొల్లం లక్ష్మి, బొల్లం కౌసల్య, మిద్దె లక్ష్మి, , బొల్లం శంకర్, రాధా దంప తులు,, రేసు శ్రీరామ్, శ్రీనివాస్ బండి సాయి, బొల్లం నాగేంద్ర కుమార్ గౌడ్,, తేరాల మారుతి, బందెలరాజా, షేక్ సన్నీ,,బడే పండు, గాలిబు, విజయలక్ష్మి, హారిక గౌడ్, తరుణి, బొల్లం యోగిని గౌడ్, కుషిత, మిద్దె లక్ష్మి శివయ్య, , పానుగంటి లక్ష్మి, అబ్దుల్ హబీబ్, అమ్మికా జానకి రామారావు, అమ్మిక సత్యం, వెంకటేశ్వరరావు, చిత్తలూరిశశి కుమార్. చారు గుండ్ల నగేష్, బొద్దు కృష్ణ, వద్దే తిమ్మరాజు, బొల్లం రాంబాబు, బొద్దు పిచ్చయ్య దంపతులు, పత్తి లాలయ్య, తేరాలరామయ్య రేణుక దంపతులు, తదితరులు పాల్గొన్నారు.

## 32వ వార్డులో ఘనంగా అన్నదానం

**ఖమ్మం రూరల్,సెప్టెంబర్ 21:(జనంసాక్షి)**
ఏదులాపురం మున్సిపాలిటీ 32వ వార్డులో వెంపటి సురేష్, రమాదేవి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై భక్తులకు అన్నప్రసాదం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదానం గొప్ప సేవా కార్యక్రమమని, ప్రతి ఒక్కరూ తమకు సాధ్యమైన మేరకు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సూచించారు.

**రమణచారికి తుంబూరు పరామర్శ..**
అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన 32వ వార్డుకు చెందిన కాంగ్రెస్ నాయకుడు రమణచారిని తుంబూరు దయాకర్రెడ్డి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. రమణచారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గణపారపు వీరన్న, అజ్మీరా అశోక్నాయక్, ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తోట వీరభద్రం, తుమ్మల సురేష్, రామారావు, నూకల రామ్మోహన్రెడ్డి, కొట్టం శిరీష్ రంజిత్, జూలెట్టి విజయలక్ష్మి, గుర్రం రాకేష్రెడ్డి, బోయిన సాయి యాదవ్, వడ్లకొండ భుజంగరావు, గునుగంటి రమేష్, గునుగంటి సురేష్, ఏపూరి తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# గోరీ బ్యూటీ క్రీమ్ పెను ప్రమాదం

- అందం కోసం ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నా యువతులు..
- బ్లాక్ మార్కెట్ ద్వారా వ్యాపారస్తులు భారీ దందా..
- నిషేధిత క్రీమును అమ్మితే భారీ జరిమానాతో పాటు జైలు శిక్ష..






**మణుగూరు, సెప్టెంబర్ 21 (జనంసాక్షి):**
చక్కటి చర్మ సౌందర్యం కోసం, రాత్రికి రాత్రే తెల్లగా మారిపోవాలనే ఆరాటంతో మార్కెట్లో దొరికే రసాయన క్రీములను వాడుతున్నారా? అయితే మీరు ప్రాణాంతకమైన కిడ్నీ వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు ప్రభుత్వ ఆరోగ్య సంస్థలు తీవ్రంగా హెచ్చరిస్తున్నాయి. ముఖ్యంగా, మార్కెట్లో విరివిగా లభిస్తున్న 'గోరీ బ్యూటీ క్రీమ్' వాడకం వల్ల అనేకమంది మహిళలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు.

**అసలేం జరిగింది?**
భారతదేశంలో కేంద్ర డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ ( సి డిఎస్ సి ఓ) మ వివిధ రాష్ట్రాల ఎఫ్ డి ఏ (ఆహార అండ్ ఔషధ పరిపాలన) సంస్థలు నిర్వహించిన ల్యాబ్ పరీక్షల్లో షాకింగ్ నిజాలు వెలుగుచూశాయి ఈ గోరీ క్రీమ్లో అనుమతించదగిన స్థాయి కంటే వందల రెట్లు ఎక్కువగా మెర్క్యురీ నకిలీ అందం వెనుక దాగి ఉన్న కిడ్నీ ముప్పు కలుగుతోందని నిషేధిత బ్యూటీ క్రీమ్స్ వాడటం వల్ల అనేక చర్మ సమస్యలతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**కిడ్నీలు ఫెయిల్ అయ్యే ప్రమాదం:**
చర్మ నిపుణులు నెఫ్రాలజిస్టుల పరిశోధనల ప్రకారం.. ఈ క్రీమ్ను ముఖానికి రాసుకున్నప్పుడు, అందులోని మెర్క్యురీ చర్మ రంధ్రాల ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తుంది. ఇది నేరుగా కిడ్నీలపై ప్రభావం చూపి, 'మెంబ్రేనస్ నెఫ్రోపతీ' అనే ప్రమాదకరమైన కిడ్నీ వ్యాధికి దారితీస్తోంది ఇటీవల మహారాష్ట్ర, ఇతర రాష్ట్రాల్లో ఈ క్రీమ్ వాడిన పలువురు మహిళలు తీవ్రమైన కిడ్నీ సమస్యలతో ఆసుపత్రుల్లో చేరడం సంచలనం సృష్టించింది.కేవలం కిడ్నీలకే కాకుండా.. చర్మం పలచబడటం, ఎండలోకి వెళ్తే ముఖం కమిలిపోవడం, నరాల బలహీనత, కాళ్ళు-చేతులు వణకడం వంటి తీవ్రమైన సైడ్ ఎఫెక్ట్స్ కూడా దీనివల్ల వస్తున్నాయి.

**మణుగూరులో భారీగా విక్రయాలు:**
మణుగూరు పట్టణంలో ఫ్యాన్సీ షాపులలో బహిరంగంగానే విక్రయాలు కొనసాగిస్తున్నారు. మన శత్రుదేశం అయిన పాకిస్తాన్ నుంచి ఎటువంటి పదార్థాలు దిగుమతి చేసుకోకూడదనే నిషేధం ఆజ్ఞలు ఉన్నా బ్లాక్ మార్కెట్ ద్వారా పాకిస్తాన్లో తయారైన గోరి క్రీమ్ దిగుమతి చేసుకొని పెద్దపెద్ద పట్టణాల్లో, రహస్యంగా వాడుకలో ఉన్న ఈ క్రీమ్ ను మణుగూరు లో భారీ ధరలకు అమ్ముతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రీమ్ ఒరిజినల్ ధర 300 నుంచి 400 వరకు ఉంటుంది. కానీ క్రీమ్ ను, 1500 నుంచి 2000 రూపాయల వరకు అమ్మి లక్షల్లో ఆర్జిస్తూ, అన్యం పుణ్యం తెలియని యువతి యువకులను మహిళలను వ్యాపారులు మోసం చేస్తున్నారు.

**అమ్మితే జైలు శిక్షే:**
ఈ క్రీమును ప్రభుత్వం నిషేధించినప్పటికీ, కొందరు దుకాణాదారులు, హోల్సేలర్లు ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్ వంటి ఆన్లైన్ వేదికల ద్వారా ఈ క్రీమ్ను గుట్టుచప్పుడు కాకుండా విక్రయిస్తున్నారు. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్ 1940 ప్రకారం, ఇలాంటి నిషేధిత క్రీములను అమ్మడం తీవ్రమైన నేరం. ఇలాంటి వారిపై కఠినమైన నిఘా ఉంచామని, తనిఖీల్లో దొరికితే 1 నుండి 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష భారీ జరిమానాతో పాటు దుకాణాల లైసెన్సులు రద్దు చేస్తామని డ్రగ్ కంట్రోల్ అధికారులు హెచ్చరిస్తున్నారు.

**నకిలీ ఫేస్ క్రీమ్ లతో జాగ్రత్త :**
ప్రజలు అప్రమత్తంగా ఉండాలి రాత్రికి రాత్రే రంగు మారుస్తామనే నకిలీ ప్రకటనలను నమ్మి కల్తీ క్రీములను వాడి ఆరోగ్యాన్ని పాడుచేసుకోవద్దని చర్మ వైద్యులు అమర్ సింగ్ సూచించారు.ఈ క్రీమ్ను ముఖానికి రాసుకున్నప్పుడు, అందులోని మెర్క్యురీ చర్మ రంధ్రాల ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తుంది. దీంతో అనేక చర్మ సమస్యలు ఆరోగ్య సమస్యలు తలెత్తి ప్రమాదం ఉంది.
మీ ప్రాంతంలో ఎక్కడైనా ఈ నిషేధిత గోరీ క్రీమ్ విక్రయిస్తున్నట్లు తెలిస్తే, వెంటనే జాతీయ వినియోగదారుల హెల్ప్లైన్ నెంబర్ 1915 కి కాల్ చేసి గానీ, లేదా స్థానిక డ్రగ్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో గానీ ఫిర్యాదు చేయవచ్చు. అందం కంటే ఆరోగ్యమే మహాభాగ్యం అని గ్రహించడమే దీనికి ఏకైక పరిష్కారమని తెలిపారు.

- అమర్ సింగ్ చర్మ వైద్యులు..కొత్తగూడెం జిల్లా



## సర్పంచ్ కి పసుపు కుంకుమ

### అందించిన ఆర్య వైశ్య మహిళా భక్తులు

పెనుబల్లి,సెప్టెంబర్ 21 ( జనంసాక్షి)

పెనుబల్లి ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పెనుబల్లి మహిళా సర్పంచ్ బాణోత్ పాపాలక్ష్మి కి ఆర్యవైశ్య మహిళా భక్తులు పసుపు కుంకుమ, ప్రసాదం అందించారు.

## డాక్టర్. నెల్లూరి బెనర్జీ నియామకం పై హర్షం

ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 21 (జనంసాక్షి )



భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర టీచర్ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఖమ్మం జిల్లాకు చెందిన ఖమ్మం పట్టణానికి చెందిన విద్యావేత్త రాజనీతి శాస్త్ర ఉపాధ్యాయుడు డా.నెల్లూరి బెనర్జీని రాష్ట్ర టీచర్స్ సెల్ కన్వీనర్ కొంజెర్ల శ్రీనివాస్ గారు నియమించడం జరిగింది.రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం కోసం కృషి చేస్తానని డాక్టర్ నెల్లూరు బెనర్జీ తెలియజేశారు.. ఈ నియామకం పట్ల విద్యావేత్త ఎన్నో సంవత్సరాలు భారతీయ జనతా పార్టీ లో ఏబీవీపీ, ఆర్ఎస్ఎస్, యువ మోర్చా లో పనిచేసిన గతంలో ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధిగా పనిచేసిన డాక్టర్ నెల్లూరి బెనర్జీని నియమించినందుకు జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు, జిల్లా కార్యవర్గం శుభాకాంక్షలు తెలియజేశారు...

## గోపాలపురంలో ఘనంగా అన్నదానం

**భక్తి భావంతో సేవా కార్యక్రమం..**

**పెద్ద సంఖ్యలో పాల్గొన్న ప్రజలు**

ఖమ్మం, (జనంసాక్షి) :



ఎనిమిదో డివిజన్ గోపాలపురంలో దేవభక్తిని కిషోర్ బాబు గృహంలో సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి స్థానికంగా విశేష స్పందన లభించింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయకుమార్, ఆరో డివిజన్ మాజీ కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు, నాలుగో డివిజన్ మాజీ కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి, 14వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కురాకుల వలరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. భక్తితో నిర్వహించే సేవా కార్యక్రమాలు సమాజంలో మానవతా విలువలను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. అన్నదానం వంటి కార్యక్రమాలు ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడంతో పాటు, సమాజంలో సేవా స్ఫూర్తిని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐదో డివిజన్ నాయకులు కోలేటి రాధాకృష్ణ, తొట్టి కొమరయ్య, ఎనిమిదో డివిజన్ నాయకులు కందాల వీరేంద్ర గౌడ్, వాంకుడోత్ సురేష్ నాయక్, రాఘవేంద్రతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## మారెళ్లపాడు పనులు పూర్తి చేయాలి

### మిగిలిన పనులు వెంటనే ప్రారంభించాలి.. బీఆర్ఎస్ డిమాండ్

అశ్వాపురం, సెప్టెంబర్ 21 (జనంసాక్షి):





మారెళ్లపాడు ఎత్తిపోతల పథకానికి సంబంధించిన మిగిలిన పనులను తక్షణమే ప్రారంభించి గోదావరి జలాలను రిజర్వాయర్‌కు తరలించాలని అశ్వాపురం మండల బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో కోడి అమరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.420 కోట్ల అంచనా వ్యయంతో మారెళ్లపాడు ఎత్తిపోతల పథకానికి రూపకల్పన చేసి, రూ.25 కోట్లతో లెఫ్ట్ కెనాల్ పనులకు శ్రీకారం చుట్టినట్లు వారు తెలిపారు. ప్రస్తుతం లెఫ్ట్ కెనాల్ పనులు మాత్రమే పూర్తయ్యాయని, మిగిలిన పనులు నిలిచిపోవడంతో మండల రైతాంగానికి పూర్తిస్థాయిలో సాగునీరు అందడం లేదని పేర్కొన్నారు.మారెళ్లపాడు రిజర్వాయర్‌కు గోదావరి నీటిని తరలించి మండలంలోని చెరువులు, కుంటలను నింపడంతో పాటు ఏజెన్సీ ప్రాంతంలోని సాగుభూములకు కూడా నీరందించాలని కోరారు. ప్రాజెక్టు డిజైన్‌లో మార్పులు చేయకుండా గతంలో రూపొందించిన రూ.420 కోట్ల ప్రణాళిక ప్రకారమే పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.మిగిలిన పనులపై మంత్రులు స్పష్టమైన హామీ ఇవ్వాలని, లేనిపక్షంలో రైతులతో కలిసి ఆందోళనలు చేపడతామని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు.సమావేశంలో మర్రి మల్లారెడ్డి, సూదిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి, ఈదర సత్యనారాయణ, జాలె రామకృష్ణారెడ్డి, కందుల కృష్ణార్జునరావు, కొల్లు మల్లారెడ్డి, కంచుగట్ల వీరభద్రం, వెన్న అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నవరాత్రి వేడుకల్లో పాల్గొన్న తాటి

### గణనాథునికి ప్రత్యేక పూజలు.. ఉత్సవ కమిటీ సభ్యులకు అభినందనలు

అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 21 (జనంసాక్షి)



అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని బొడ్రాయి సెంటర్, శివ బాలాజీ నగర్‌లో శాలివాహన ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి వేడుకల్లో అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులను తాటి వెంకటేశ్వర్లు అభినందించారు. శ్రీ వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శాలివాహన ఉత్సవ కమిటీ, శివ బాలాజీ నగర్ ఉత్సవ కమిటీ సభ్యులు తాటి వెంకటేశ్వర్లును శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ లకావత్ లక్ష్మీ, ఉప సర్పంచ్ మారగాని అశోక్, సుగ్గల నరసింహారావు, మాజీ ఎంపీటీసీ ఐలూరి కృష్ణారెడ్డి, వార్డు సభ్యులు పానుగంటి రాఘవులు, మడివి సూర్యం, రోజా, చల్లా రమేష్, ఇనపనూరి రాంబాబు, సత్యం, ఇటికల హరి, నరసింహారావు, గుణగంటి శ్యామ్, లకావత్ వెంకటేశ్వర్లు, అంజి, బానోతు శ్రీను, ధారావత్ శివాజీ, తిరునగరి రంగారావు, ఆంగ్లోత్ కృష్ణవేణి తదితరులు, ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## రామ కృష్ణాపురం లో డీజే సీజ్ కేసు నమోదు

### గణేశ్ ఉత్సవాల నేపథ్యంలో ప్రజలకు సూచనలు చేసిన ఎస్ ఐ జి నరేష్

చింతకాని, సెప్టెంబర్ 21 (జనంసాక్షి)



చింతకాని మండల పరిధిలోని రామ కృష్ణాపురం గ్రామంలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న డీజే సౌండ్‌ను చింతకాని పోలీసులు సీజ్ చేసి ఇద్దరిపై కేసు నమోదు చేశారు. వినాయక ఉత్సవాల సందర్భంగా డీజే సౌండ్స్‌కు ప్రభుత్వం నుంచి అనుమతులు లేవని, అనుమతులు లేకుండా డీజే నిర్వహించడం చట్టవిరుద్ధమని చింతకాని సబ్ ఇన్‌స్పెక్టర్ జి. నరేష్ తెలిపారు.వినాయక విగ్రహాల వద్ద బాణా సంచా కాల్చడం నిషేధం అని ఆయన తెలిపారు.ఉత్సవాల సమయంలో యువత జాగ్రత్తలు పాటించాలని,ఊరేగింపు జరిగే సమయంలో చిన్న పిల్లలు,మహిళల పట్ల జాగ్రత్తగా ఉంటూ వారికి రక్షణ కల్పించాలని,మద్యం సేవించి సంబరాల్లో పాల్గొని ఎదువటి వారిపై దాడి చేయడం మరియు పాత రాజకీయ గొడవలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేయడం వంటి చర్యలకు యువత దూరంగా ఉండాలని తెలిపారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మట్టి లో మాణిక్యం ఎంబీబీస్ సీటు సాధించిన సాయి వరుణ్ కు అభినందించిన జిల్లా టీజేపీసీ చైర్మన్ మందడి ఇజ్రాయిల్

తిరుమలాయపాలెం సెప్టెంబర్ 21 (జనంసాక్షి)

పేదరకం లో పుట్టి చిన్న వయస్సు లోనే తండ్రిని కోల్పోయిన (బుడిగెం శ్రీలత వెంకటేశ్వర్లుల కుమారుడు) బుడిగెం సాయి వరుణ్ వెనకడుగు వేయకుండా అమ్మమ్మ అల్లి యశోద దగ్గర ఉంటూ బాల్య విద్యాభ్యాసం రఘునాథపాలెం ప్రభుత్వ పాఠశాలలో చదివి అనంతరం ఏన్కూర్ గురుకులంలో సెకండరీ ఎడ్యుకేషన్ పూర్తి చేసి 2025- 2026 ఎంసెట్ లో 2088 ర్యాంక్ తో వనపర్తి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఓబా లో సీటు సాధించారు. విషయం తెలుసుకున్న జేఏసీ చైర్మన్ మందడి ఇజ్రాయిల్ సాయి వరుణ్ నీ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దిగ్విజయంగా ఎంబీబీఎస్ పూర్తి చేసి నిరుపేదలకు నాణ్యమైన వైద్యం అందించాలని సూచించారు.గ్రామ పెద్దలు గౌని మల్లయ్య,తక్కెళ్ళపల్లి నరేందర్ రావు, య ర్రబోయిన వెంకన్న, కొండ్రు మహేష్ సాయి వరుణ్ ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



## రైతులకు నిరంతరాయంగా విద్యుత్తు ఇవ్వాలి

ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 21 (జనంసాక్షి)

కేంద్రంలోని మోదీ ప్రభుత్వం డిజిటల్ లావాదేవీల పేరుతో సామాన్య ప్రజలు, చిరు వ్యాపారులపై యు పి ఐ ఛార్జీల భారం మోపడాన్ని విరమించుకోవాలని సిపిఐ ( ఎంఎల్) మాసు లైన్ ( ప్రజా పంథా ) ఖమ్మం జిల్లా కార్యదర్శి సి వై పుల్లయ్య, పాల్గొని మాట్లాడుతూ, కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తుందన్నారు. భవిష్యత్తు అంతా డిజిటల్ మయం, క్యాష్‌లెస్ ఎకానమీ" అని గొప్పలు చెప్పిన కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు ఫోన్ పే, గూగుల్ పే వంటి యూపీఐ చెల్లింపులపై ఛార్జీలు విధించి,ప్రజలను నిలువునా దోపిడీ చేస్తోందని మండిపడ్డారు. రూ.2 వేల వరకు వసూళ్లు లేవని చెబుతున్నప్పటికీఅంతిమంగా అది ప్రజలు మరియు చిరు వ్యాపారులపై తీవ్ర ఆర్థిక భారంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒత్తిళ్లకు తలొగ్గి కేంద్ర ప్రభుత్వం ఇలాంటి ప్రజావ్యతిరేక నిర్ణయాలు తీసుకోవడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. ఒకవైపు బడా కార్పొరేట్లకు18 లక్షల కోట్ల రూపాయల రాయితీలు ఇస్తూ, మరోవైపు సామాన్యులపై పన్నులు, ఛార్జీల పేరుతో భారం మోపడం దుర్మార్గమన్నారు. తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే అన్ని వర్గాల ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, క్యూబా, గాజా ప్రజలకు సంఘీభావంగా భగత్సింగ్ 119వ జయంతి సభను సెప్టెంబర్ 29వ తేదీనపార్టీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు ఖమ్మంలో జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్నామని ఈ సభను జయప్రదం చేయాలని వారు కోరారు. అదేవిధంగా ఖమ్మం డివిజన్ లో రఘునాథపాలెంలో, ఖమ్మం నగరంలో, కారేపల్లి కామేపల్లిలో పిడిఎస్యు,పివై ఎల్,పిఒడబ్ల్యు ఆధ్వర్యంలో గ్రామాలలో విద్యాసంస్థలలో భగత్ సింగ్ జయంతి సభలను నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. జ్యోతిరావు పూలే,సావిత్రిబాయి పూలే స్థాపించిన సత్యశోధక్ సమాజం స్ఫూర్తితో కులవివక్షత,కులపీడనకు వ్యతిరేకంగా కులాంతర వివాహాలు చేసుకున్న వారిని సన్మానించడం కోసం ఖమ్మం లో పార్టీ ఆఫీస్ లో సభను నిర్వహించడం జరుగుతుందని, జయప్రదం చేయాలనీ వారు తెలిపారు. కులాంతర వివాహాలు చేసుకున్న దంపతులను సన్మానించడం జరుగుతుందని వారు తెలిపారు. సెప్టెంబర్ 27వ తేదీన ప్రగతిశీల యువజన సంఘం ఖమ్మం జిల్లా తరగతులు ఖమ్మం నగరంలో కైకొండాయిగూడెం లో నిర్వహించిన నిర్వహించడం జరుగుతుందని అయన అన్నారు.ఈ సమావేశం కే శ్రీనివాస్ అధ్యక్షతన రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగినది. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి టీ ఝాన్సీ,సిహెచ్ శిరోమణి, కే శ్రీనివాస్,పి శోభ,కేలోత్ లక్ష్మణ్,,కె పాపన్న,డి లక్ష్మణ్ , ఎన్ వి రాకేష్, కంకణాల శ్రీనివాస్తదితరులు.

జనంసాక్షి

# గణనాథుడే ప్రకృతి స్వరూపం ప్రజలు చల్లగా ఉండాలి





- పండితాపురంలో వైభవంగా అన్నదానంప్రారంభించిన
- డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్
- పిఎసిఎస్ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు

**కామేపల్లి,సెప్టెంబర్ 21(జనంసాక్షి):** విఘ్నేశ్వరుడే నిజమైన ప్రకృతి స్వరూపమని, ప్రత్యేక నియమాలతో పనిలేకుండా మనకు లభించే పత్రాలు, పూలతోనే స్వామిని ఆరాధించవచ్చని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ తెలిపారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలోని కొత్త కాలనీ వద్ద ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని పిఎసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావుతో కలిసి ఆయన ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంలో స్వామివారికి పండితుల మంత్రోచ్చారణల నడుమ విశేష పూజలు నిర్వహించారు. అనంతరం మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ.. సర్వ విఘ్నాలు తొలగించే గణపయ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. మట్టి గణపతి పూజల అనంతరం గంగమ్మ ఒడికి చేరడమే ప్రకృతితో ఆయనకున్న విడదీయరాని బంధానికి నిదర్శనమన్నారు. వినయానికి ఆరితేరిన బొజ్జ గణపయ్య తల్లిదండ్రుల సేవలో అగ్రగామిగా నిలిచి ప్రథమ పూజార్హుడయ్యాడని కొనియాడారు. ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య సహకారంతో పండితాపురం గ్రామంలో అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాలు చేరేలా చూస్తామని హామీ ఇచ్చారు.దివంగత ఉస్మాన్ జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమాన్ని దాతృత్వంతో నిర్వహించిన ఆయన తల్లిదండ్రులు షేక్ రబ్బానీ పాషా-మీరాభి దంపతులను, నవరాత్రి ఉత్సవ కమిటీ నిర్వాహకులను ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధరావత్ అనురాధ, ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, వార్డు సభ్యులు మీరాబి, చంద్రు, కొమ్మినేని పుల్లయ్య, మొగిలి శ్రీను, ఉప్పుగంట వీరభద్రరావు, శీలం పుల్లయ్య, దేరంగుల తిరుపయ్య, పాటిబండ్ల ప్రసాదు, భూక్యా నాగేంద్రబాబు, తురక బిక్షం, రాయల నాగ శంకర్, మంజుల వెంకన్న, చల్ల మల్లయ్య, బానోతు లక్ష్మ, బాదావత్ నాగరాజుతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.



### గురుకుల టెండర్ల అక్రమాలపై
## ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు ఫిర్యాదు

**కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్21 (జనంసాక్షి):** గురుకుల టెండర్లలో జరుగుతున్న అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనలపై స్వేరోస్ ప్రతినిధులు సోమవారం ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. టెండర్ల ప్రక్రియలో పారదర్శకత పాటించాలని, అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు కేసరి రవిందర్, ఉపాధ్యక్షుడు వానపాకుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



### ఆదర్శవంతంగా కామేపల్లి హరిజనవాడ అంగన్వాడి కేంద్రం
## స్ఫూర్తిదాయకంగా కిచెన్ గార్డెన్
### ఐసిడిఎస్ సిడిపిఓ ఉమ

**కామేపల్లి,సెప్టెంబర్ 21 (జనంసాక్షి):** కామేపల్లి హరిజనవాడ అంగన్వాడీ కేంద్రంను ఐసిడిఎస్ సిడిపిఓ ఉమ సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా కేంద్రం నిర్వహణ,పిల్లల హాజరు శాతం, కేంద్రం ద్వారా లబ్ధిదారులకు అందిస్తున్న సేవలు,కిచెన్ గార్డెన్,ప్రీస్కూల్ నిర్వ హణ,పిల్లల ఆట వస్తువులు,త్రాగునీరు,పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం, బోధన, తదితర అంశాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.అంగన్వాడీ కేంద్రం ఆదర్శవంతంగా, కిచెన్ గార్డెన్ స్ఫూర్తిదాయకంగా ఉందని తెలిపారు.అదే విధంగా పచ్చదనం, పరిశుభ్రత, ఆకుకూరలు, కూరగాయల పెంపకం పట్ల కూడా సిడిపిఓ సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పిడమర్తి ఉపేంద్రమ్మ,ఆయా, పిల్లలు, తల్లులు,గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన ఉత్పత్తులకు భద్రగిరి మార్ట్ అండ

- ఆర్గానిక్ ఉత్పత్తులు బాగున్నాయి.. గిరిజనుల ఆర్థికాభివృద్ధికి దోహదం
- ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య..

**భద్రాచలం సెప్టెంబర్ 21 (జనంసాక్షి)** గిరిజనులు సేకరించే అటవీ ఉత్పత్తులు, సేంద్రియ పంటలు, స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెట్ కల్పిస్తూ గిరిజన కుటుంబాలకు ఆర్థిక చేయూత అందించేందుకు ఏర్పాటు చేసిన భద్రగిరి మార్ట్ అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. సోమవారం ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులతో కలిసి భద్రాచలంలోని భద్రగిరి మార్ట్‌ను ఆయన సందర్శించారు. మార్ట్‌లో అందుబాటులో ఉన్న అటవీ, సేంద్రియ, సంప్రదాయ గిరిజన ఉత్పత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా మార్ట్ ఏర్పాటుకు కృషి చేసిన ఐటీడీఏ పీఓ బి.రాహుల్‌ను ప్రత్యేకంగా అభినందించారు. గిరిజన రైతులు పండించే ఆర్గానిక్ పంటలకు, గిరిజన మహిళల ఎస్‌హెచ్‌జీ సంఘాలు తయారు చేసే ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ కల్పించడం ద్వారా వారి జీవనోపాధికి భద్రగిరి మార్ట్ ఉపయోగపడుతుందని వెంకటయ్య తెలిపారు. ప్రజలకు ఉపయోగకరమైన అనేక అటవీ ఉత్పత్తులను ఒకే చోట అందుబాటులోకి తీసుకురావడం సంతోషకరమన్నారు. గిరిజనుల సంప్రదాయ ఉత్పత్తులకు గుర్తింపు కల్పించడంతో పాటు వారి ప్రతిభను ప్రోత్సహించి ఆర్థికంగా బలోపేతం చేయడమే మార్ట్ లక్ష్యమని పేర్కొన్నారు. భద్రాచలం ప్రజలు భద్రగిరి మార్ట్‌ను సద్వినియోగం చేసుకుని గిరిజన రైతులు, మహిళా సంఘాలను ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏవో సున్నం రాంబాబు, భద్రగిరి మార్ట్ మేనేజర్ జయరాజ్, విజిలెన్స్ కమిటీ సభ్యుడు వెంకటేశ్వర్లు, మార్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వల్లభనేని గురవయ్య మృతికి నామ సంతాపం



**ఖమ్మం, సెప్టెంబర్ 21 (జనం సాక్షి)** ఖమ్మం ప్రముఖ బిల్డర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వల్లభనేని రామారావు తండ్రి వల్లభనేని గురవయ్య మృతి పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. గురవయ్య మృతి పట్ల నామ నాగేశ్వరరావు తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గురవయ్య ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు.

# ఏజెన్సీలో ఎస్సీ, ఎస్టీలపై వివక్షను సహించం

- పోడు రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దు..
- కమిషన్ దృష్టికి సమస్యలు తీసుకురావాలి: ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య..



**బూర్గంపహాడ్ సెప్టెంబరు 21 (జనంసాక్షి)** ఏజెన్సీ ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీలపై వివక్ష చూపేలా వ్యవహరించే వారిని ఉపేక్షించబోమని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య హెచ్చరించారు. సోమవారం ఉదయం సతీ సమేతంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్న ఆయన అనంతరం సారపాకలోని అవినాష్ రెసిడెన్సీలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.భద్రాచలం దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధి చెందడం, ఏజెన్సీ ప్రాంతంలో శ్రీ సీతారామస్వామి పుణ్యక్షేత్రం ఉండటం ఈ ప్రాంత ప్రజల అదృష్టమన్నారు. భద్రాచలం అభివృద్ధికి ఈ పుణ్యక్షేత్రం ఎంతో దోహదపడుతోందని తెలిపారు.

**పోడు రైతులను ఇబ్బంది పెట్టొద్దు**

ఏజెన్సీ ప్రాంతాల్లో పోడు సాగు చేసుకుంటున్న ఎస్సీ, ఎస్టీలను అధికారులు ఇబ్బందులకు గురిచేయరాదని చైర్మన్ సూచించారు. వారికి సంబంధించిన సమస్యలు ఉంటే కమిషన్ దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు.ఎస్సీ, ఎస్టీల కుల ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యం లేకుండా చూడాలని, అట్రాసిటీ కేసుల విషయంలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. ఎస్సీ, ఎస్టీలు పొందాల్సిన హక్కులకు ఏ అధికారి ఆటంకంగా నిలవకూడదన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ఎస్సీ, ఎస్టీలకు సక్రమంగా అందుతున్నాయా లేదా అన్నది అధికారులు సమీక్షించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల పదోన్నతులు, ఇంక్రిమెంట్ల విషయంలోనూ నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి ఆటంకం కలిగించేలా ఎవరైనా వ్యవహరిస్తే కమిషన్‌కు సమాచారం అందించాలని, చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని బక్కి వెంకటయ్య స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, లక్ష్మీనారాయణ, నీలాదేవి, అవినాష్ రెసిడెన్సీ అధినేత పాటి అశోక్, మాల మహానాడు బూర్గంపహాడ్ మండల అధ్యక్షుడు జినుగు దాసు, బొప్పని ప్రభాకర్, కొంగ మహేష్, పాటి బిక్షపతి, బీఆర్ఎస్ నాయకులు భూక్య కృష్ణ, లావుడియా బద్రు, నవీన్, ములకలపల్లి నాగరాజు, మంద కీర్తికుమార్, చలికాని శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పాడిపంటలతో లోకం సుభిక్షం కావాలి

- శ్రీ బాలాజీ ఎస్టేట్స్‌లో వైభవంగా గణనాథుని నవరాత్రోత్సవాలు
- సకల జనుల శ్రేయస్సును కాంక్షిస్తూ నేడు మహా అన్నసంతర్పణ
- సంస్థ అధినేత వత్సవాయి రవి



**ఖమ్మం, (జనంసాక్షి) :**
ప్రకృతి కరుణించి, కర్షక లోకం పాడిపంటలతో తులతూగినప్పుడే సమాజం ఆర్థిక సమృద్ధితో పరిఢవిల్లుతుందని ప్రముఖ స్థిరాస్తి వ్యాపార సంస్థ 'శ్రీ బాలాజీ ఎస్టేట్స్' అధినేత వత్సవాయి రవి ఆకాంక్షించారు. వినాయక చవితి నవ రాత్రోత్సవాల పురస్కరించుకుని నగరంలోని సంస్థ ప్రధాన కార్యాలయంలో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన లంబోదరునికి సోమ వారం విశేష పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తిప్రపత్తులతో నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా కోలాట బృందాల తాళలయ విన్యాసాలు, భక్తిరంజక ప్రదర్శనలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ఈ సందర్భంగా వత్సవాయి రవి మాట్లాడుతూ, కార్యాలయ ప్రాంగణంలో తొలిసారిగా గణపతి ప్రతిష్ఠాపన జరిపి నవరాత్రులను అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే కుంకుమార్చనలు, అక్షర దేవత సరస్వతీ పూజలను శాస్త్రోక్తంగా పూర్తి చేశామని తెలిపారు. 'ఎల్ నినో' ప్రతికూల ప్రభావంతో దేశవ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు నెలకొని అన్నదాతలు తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి వైపరీత్యాల సంకెళ్లు తెంచుకుని, సమృద్ధిగా వర్షాలు కురిసి రైతాంగం మోముల్లో చిరునవ్వులు వికసించాలని దైవాన్ని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. దేశ పురోగతికి మూలస్తంభమైన వ్యవసాయ రంగం గాడిన పడితేనే అనుబంధ రంగాలు విస్తరించి, సమాజం లోని ప్రతి వర్గం ఆర్థిక పరిపుష్టి సాధిస్తుందని స్పష్టం చేశారు. విఘ్నేశ్వరుని అనుగ్రహంతో ప్రజలందరి జీవితాల్లోని అవరోధాలు తొలగి, ఆయురారోగ్య ఐశ్వర్యాలు కలగాలని అభిలషించారు. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించ ుకుని నేడు (మంగళవారం) భక్తులకు విస్తృత స్థాయిలో మహా అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. ఈ వేడుకల్లో సంస్థ మేనేజింగ్ పార్ట్నర్ రేణుక రవి, కార్యాలయ సమన్వయకర్త పోగుల రవికుమార్, ఉత్సవ కమిటీ నిర్వాహకులు శ్రీనివాసరాజు, సాయికిరణ్, కృష్ణ చౌదరి, వి. నరేష్ లతో పాటు సీనియర్ మార్కెటింగ్ డైరెక్టర్లు షేక్ తాజుద్దీన్, కాసాని శ్రీశైలం, గాలి నారాయణ, తోట వెంకటేశ్వర్లు, మార్కెటింగ్, కార్యాలయ సిబ్బంది, పెద్ద సంఖ్యలో స్థానిక భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



## పాల్వంచలో భారీ గణేష్ విగ్రహాన్ని పరిశీలించిన విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు

**పాల్వంచ (జనంసాక్షి):**
పాల్వంచ పట్టణంలోని మార్కెట్ రోడ్డులో ఏర్పాటు చేసిన 20 అడుగులకు పైగా ఎత్తు కలిగిన భారీ గణేష్ విగ్రహాన్ని నోడల్ అధికారి, ఎస్ ఈ/అనీఎశ్రీ పి. మధుసూధన్ రావు మరియు ఎస్ ఇ /బి కే జి ఎం మహేందర్ సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా విగ్రహ ఏర్పాటు, భద్రతా ప్రమాణాలను సమీక్షించిన అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. విగ్రహ నిమజ్జనం జరిగే రూట్, విద్యుత్ మార్గాలు, పాటించాల్సిన ముందస్తు భద్రతా చర్యలు మరియు ఇతర ఏర్పాట్లపై చర్చించారు. నిమజ్జన ఊరేగింపు సమయంలో ఎలాంటి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా అన్ని నిర్దేశిత భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలని కమిటీ సభ్యులకు స్పష్టమైన సూచనలు చేశారు.

**రైతులతో ముఖాముఖి - విద్యుత్ సమస్యలపై చర్చ**
అనంతరం మార్కెట్ ప్రాంతంలో ఉన్న రైతులతో అధికారులు నేరుగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయానికి విద్యుత్ సరఫరా పరిస్థితి, క్షేత్రస్థాయిలో వారు ఎదుర్కొంటున్న సాంకేతిక ఇబ్బందులు మరియు విద్యుత్ సరఫరాను మరింత మెరుగుపరచడానికి తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు.

**ప్రమాదాల నివారణకు సహకరించాలని పిలుపు**
విద్యుత్ రహిత భద్ర వాతావరణంలో ఉత్సవాలు సాగేలా ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు విద్యుత్ శాఖ సూచనలను పాటిస్తూ అధికారులకు సంపూర్ణంగా సహకరించాలని ఉన్నతాధికారులు కోరారు.



## తాటి చెట్లను లాటరీ ద్వారా పంచుకుంటున్న కొమినేపల్లి గౌడ సంఘ సభ్యులు

**కామేపల్లి,సెప్టెంబర్ 21 (జనంసాక్షి):**
ప్రతి ఏడాది ఇదే నెలలోమండలంలోని కొమ్మినేపల్లి గౌడ సంఘ సభ్యులు తమ గ్రామంలో ఉన్న తాటి చెట్లను లాటరీ (హుండీలు) ద్వారా పంచుకుంటారు. సోమవారం గ్రామంలోని తాటి వనంలో ఉన్న కంఠమహేశ్వర స్వామి గుడి వద్ద జరిగిన సమావేశంలో గ్రామంలోని గౌడ సభ్యులు,నాయకులు అందరూ కలిసి పాల్గొని చిట్టీలు హుండీలో వేసుకొని దాని ద్వారా తాటి చెట్లను పంచుకున్నారు. ఈ సందర్భంగా గౌడ సంఘ నాయకులు మాట్లాడుతూ ప్రతి ఏడాది సెప్టెంబర్ మాసంలో సంఘ సభ్యులు అందరూ కుల దేవుడైన కంఠమహేశ్వర స్వామి గుడి వద్ద సమావేశం అయ్యి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వెల్లడించారు. చిన్న, పెద్ద తేడా లేకుండా గీత పని వాళ్ళందరూ ఈ సమావేశంలో పాల్గొని హుండీలో చిట్టీలు వేసుకొని తాటి చెట్ల పంపకాలు చేపడుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా గౌడ సంఘం సభ్యుల సమస్యలను కూడా ఈ సమావేశంలో చర్చించి పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ పెద్దలు మేకపోతుల రామ్మూర్తి గౌడ్, సూతగాని వీరన్న గౌడ్,బొమ్మగాని పిచ్చయ్య గౌడ్, సూతగాని వెంకటేశ్వర్లు గౌడ్, బుడిగే ఉపేందర్ గౌడ్,సురభి నారాయణ గౌడ్, మంగయ్య గౌడ్ , బోనేపల్లి బాబు గౌడ్,వెంకన్న గౌడ్, మంగయ్య గౌడ్ దొంతు భిక్షం గౌడ్ పబ్బతి నాగేశ్వరావు గౌడ్, కాంపాటి రామ్మూర్తి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళా సంఘాల అభివృద్ధికి 'సెర్ప్' పథకాలు దోహదం

- వెలుగు ఏపీఎం వెంకట రామారావు
- కామేపల్లిలో 'విజేత గ్రామ సమాఖ్య' ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**కామేపల్లి,సెప్టెంబర్ 21 (జనంసాక్షి):**
స్వయం సహాయక సంఘాలు ఆర్థికంగా నిలదొక్కుకుని, సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి ప్రభుత్వం 'సెర్ప్' ద్వారా అనేక కార్యక్రమాలను అందిస్తోందని ఏపీఎం ఎం. వెంకట రామారావు, అజంతా మండల మహిళా సమాఖ్య ప్రతినిధులు తెలిపారు. కామేపల్లి మండల కేంద్రంలోని విజేత గ్రామ సమాఖ్య భవనంలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు సెర్ప్ కార్యక్రమాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు ఎన్. తిరుపతమ్మ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి సీనియర్ స్టేట్ సీఆర్పీలు టి. కవిత, కె. మమతలు హాజరై గ్రూపు సభ్యులకు పలు కీలక అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏపీఎం వెంకట రామారావుతో పాటు పలువురు వక్తలు మాట్లాడుతూ... ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి సభ్యురాలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. డ్వాక్రా సంఘాల్లో ఐక్యతను పెంపొందించే 'సంఘ భావన', పంచ సూత్రాల నిర్వహణ పక్కాగా ఉండాలని స్పష్టం చేశారు. సంఘం లెక్కల పుస్తకాల నమోదు, రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ పాటించడంతో పాటు, మారుతున్న కాలానికి అనుగుణంగా 'లోకోస్' మొబైల్ యాప్‌లో వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయడం వంటి సాంకేతికతపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సమాఖ్య కార్యదర్శి ఎం. శృతి, కోశాధికారి కె. విజయ, విఓఏ శ్రీనులతో పాటు వివిధ గ్రూపుల (శృతి, గాంధీ, ఆనంద్, అస్త్ర, మదర్ తెరెసా, పృథ్వీ, కనకదుర్గ) లీడర్లు, సభ్యులు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.



## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- అర్హులందరికీ సంక్షేమ పథకాలు
- 30 మందికి ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు
- రూ.7.80 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 21 (జనంసాక్షి)**
అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం బూర్గంపహాడ్ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 30 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలతో పాటు, రూ.7.80 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేశారు. నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. అనారోగ్యం, ఇతర కారణాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, హౌసింగ్ ఏఈ ఉదయ్ కిరణ్, ఎంపీవో రామకృష్ణ, బూర్గంపహాడ్ సర్పంచ్ మంద నాగరాజు, ఉప సర్పంచ్ గుండె వెంకన్న, సర్పంచులు బాదం వెంకటేశ్‌రెడ్డి, భూక్యా పద్మ, ఉప సర్పంచ్ మోహన్‌రావు, మండల నాయకులు వారాల వేణు, భజన సతీష్, భజన ప్రసాద్, ఎడమకంటి సుధాకర్‌రెడ్డి, దాసరి సాంబ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు అండగా శ్యామల గోపాలన్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్

**రూ. 25,000 ఆర్థిక సాయం అందజేసిన ఫౌండేషన్ చైర్మన్ ఎన్. సురేష్ రెడ్డి**



**కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 21(జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కరకావాగు గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఎమ్ డీ. ముబీన్ ఇంట్లో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంభవించి, తీవ్ర ఆస్తి నష్టం వాటిల్లింది. సర్వస్వం కోల్పోయిన ఆ కుటుంబం తీవ్రగ్భ్రాంతికి గురైంది. ఈ దుర్ఘటన గురించి సమాచారం అందుకున్న శ్యామల గోపాలన్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ చైర్మన్ ఎన్. సురేష్ రెడ్డి వెంటనే స్పందించారు. బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ, ఫౌండేషన్ ద్వారా తక్షణ సహాయంగా ?25,000/- ఆర్థిక సాయాన్ని సోమవారం అందజేశారు. అనంతరం, ఎన్. సురేష్ రెడ్డి బాధిత కుటుంబంతో వీడియో కాల్ ద్వారా మాట్లాడి పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని ఓదారుస్తూ, రానున్న రోజుల్లో కూడా వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని, పూర్తి స్థాయిలో ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్యామల గోపాలన్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ సభ్యులు వి. రామకృష్ణ రెడ్డి, పి. వెంకటేశ్వర రెడ్డి, కె ఎస్. రామకృష్ణ, 100 శ్రీను, పాషా, టి. సంతోష్ రెడ్డి, పి. రామ్మోహన్ రెడ్డి, పి. జీవన్ రెడ్డి, పి. వినయ్ రెడ్డి, బాబులాల్, లక్ష్మణ్, శరత్, కోరెం రమేష్ తదితరులు పాల్గొని బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కష్టకాలంలో స్పందించి, తమ కుటుంబానికి కొండంత అండగా నిలిచిన శ్యామల గోపాలన్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ చైర్మన్ ఎన్. సురేష్ రెడ్డికి ఎమ్ డి. ముబీన్ కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బెండాలపాడు పాఠశాలలో మురుగునీటి సమస్యకు తక్షణ పరిష్కారం

**చంద్రుగొండ, సెప్టెంబర్ 21 (జనంసాక్షి):** బెండాలపాడు గ్రామపంచాయతీ పరిధిలోని ప్రాథమికోన్నత పాఠశాలలో నెలకొన్న మురుగునీటి సమస్యకు గ్రామపంచాయతీ పాలకవర్గం తక్షణ పరిష్కారం చూపింది. పాఠశాలలోని బాత్రూం నుంచి వెలువడే వ్యర్థ నీరు బహిరంగ ప్రదేశంలోకి చేరడంతో దుర్వాసన వస్తున్న విషయాన్ని సర్పంచ్ బొర్రా లలిత గుర్తించారు.వెంటనే స్పందించిన సర్పంచ్ గ్రామపంచాయతీ కార్మికులతో ఎర్త్‌వర్క్ చేయించి, మురుగునీరు బయటకు రాకుండా వరలు ఏర్పాటు చేయించారు. అలాగే పైభాగంలో మూత ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన పైపు కనెక్షన్ ఏర్పాటు చేయించారు. దీంతో పాఠశాల పరిసరాల్లో పరిశుభ్రత మెరుగుపడటంతో పాటు విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు.అనంతరం ఇటీవల ప్రారంభమైన ప్రీ ప్రైమరీ విద్య తరగతి గదిని సర్పంచ్ పరిశీలించారు. చిన్నారులకు సులభంగా అర్థమయ్యే విధంగా గోడలపై వివిధ బొమ్మలతో పాటు వాటికి సంబంధించిన ఇంగ్లీష్ పదాలను రంగులతో రూపొందించిన చిత్రాలను పరిశీలించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మెనూ షెడ్యూల్ ప్రకారం వడ్డిస్తున్న విధానాన్ని కూడా పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా దిశ కమిటీ సభ్యులు బొర్రా సురేష్, ఉప సర్పంచ్ బాలు, గ్రామపంచాయతీ కార్యదర్శి రోహిత్, పాఠశాల హెచ్ఎం రమేష్, సహ ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన వంట సిబ్బంది, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.





## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా రెడ్డిపోగు రవి ఎన్నిక

**చంద్రుగొండ, సెప్టెంబర్ 21 (జనంసాక్షి):** చంద్రుగొండ మండల ఎమ్మార్పీఎస్ నూతన అధ్యక్షుడిగా రెడ్డిపోగు రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం చంద్రుగొండ మండలంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి ములకలపల్లి రవి ఆధ్వర్యంలో మండల కమిటీ ఎన్నిక నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడిగా రెడ్డిపోగు రవి, అధికార ప్రతినిధిగా కాకటి నరేష్, ఉపాధ్యక్షులుగా నారపోగు రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా శీలిల నాగరాజు, కోశాధికారిగా కంచర్ల రాములు ఎన్నికయ్యారు.ఎమ్మార్పీఎస్ బలోపేతానికి, సామాజిక న్యాయం కోసం ఐక్యంగా పనిచేస్తామని నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చాపలమడుగు వెంకటేశ్వర్లు, కుక్కముడి తిరుపతి, చాపలమడుగు రామరాజు, మంద అనీలు, బీసీ నాయకులు వారాధి సత్యనారాయణ, ఇనుముల పిచ్చయ్య యాదవ్, డాక్టర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఖర్చులకు భరోసా.. పేదలకు సీఎంఆర్ఎఫ్ చేయూత!

**రూ.6.40 లక్షల చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు..**

**అశ్వాపురం, సెప్టెంబర్ 21 (జనంసాక్షి):** వైద్య ఖర్చులు భరించలేక ఇబ్బందులు పడుతున్న నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) అండగా నిలుస్తోందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. అశ్వాపురం మండలానికి చెందిన పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.6.40 లక్షల విలువైన చెక్కులను సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఓరుగంటి భవన్ నందు ఎమ్మెల్యే అందజేశారు.ఈ సందర్భంగా పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేద కుటుంబాల్లో అనారోగ్యం కారణంగా వచ్చే వైద్య ఖర్చులు ఆర్థిక భారంగా మారకుండా, డబ్బుల కొరతతో ఎవరూ వైద్యానికి దూరం కాకుండా సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో వైద్య సహాయం అందించాలనే లక్ష్యంతో సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసీలను మంజూరుచేస్తోందని తెలిపారు.ఆపదలో ఉన్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ సంజీవినిలా ఉపయోగపడుతోందని పేర్కొంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సీఎంఆర్ఎఫ్‌ను అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైద్యపరంగా ఎలాంటి ఇబ్బంది వచ్చినా తనను నేరుగా సంప్రదించాలని, అవసరమైన సహాయం కోసం తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. సీఎంఆర్ఎఫ్ లేదా ఎల్ఓసీ ద్వారా అర్హులకు సహాయం అందేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారులు మాట్లాడుతూ.. వైద్య ఖర్చుల సమయంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా లభించిన ఆర్థిక సహాయం తమ కుటుంబాలకు ఎంతో ఊరట కలిగించిందని తెలిపారు. పేదల వైద్య అవసరాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొంటూ సీఎం రేవంత్‌రెడ్డి, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు స్థానిక మండల కాంగ్రెస్ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో అశ్వాపురం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్‌బాబు, సీనియర్ నాయకుడు గాదె కేశవరెడ్డి, సర్పంచులు మచ్చ నరసింహారావు, కుంజ జాను, ఉసా అనిల్, వేములపల్లి రమేష్, కాకా రాములు, తూము వీర రాఘవులు, భూరెడ్డి, బారాసు సంపత్, భద్రారెడ్డి, బచ్చు వెంకటరమణ, సామకూరీ వెంకన్న, బర్ల కిరణ్,గొల్లపల్లి నరేష్ కుమార్, జనరల్ సెక్రెటరీ కంటెం నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణికి 03 అర్జీలు

✧బాధితుల సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోండి

✧ఎంపీడీవో వంశీధర్ ఆదేశం

**మాదుగులపల్లి, సెప్టెంబర్ 21 ( జనంసాక్షి ):** నల్గొండ జిల్లా మాదుగులపల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి 03 దరఖాస్తులు వచ్చినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) వంశీధర్ తెలిపారు ఈ కార్యక్రమానికి వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు హాజరయ్యారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఈరోజు ప్రజావాణిలో స్వీకరించిన 03 వినతులు కూడా రెవెన్యూ శాఖకు సంబంధించినవేనని పేర్కొన్నారు ప్రజావాణి ద్వారా వచ్చే దరఖాస్తుల పట్ల అధికారులు ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా, క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు వచ్చిన అర్జీలను వెంటనే సంబంధిత రెవెన్యూ అధికారులకు ఫార్వర్డ్ చేసినట్లు ఆయన వెల్లడించారు బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు.



# మారెళ్లపాడు లిఫ్ట్‌కు గోదావరి జలాభిషేకం!

○23న స్విచ్ ఆన్.. తుమ్మలచెరువుకు గోదావరి జలాలు..

○పండుగ వాతావరణంలో రైతుల సమక్షంలో ప్రారంభోత్సవం..

○రైతుల చిరకాల సాగునీటి కలకు సాకారం.. పాయం వెంకటేశ్వర్లు..

**అశ్వాపురం, సెప్టెంబర్ 21 (జనంసాక్షి):** అశ్వాపురం మండల రైతాంగం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న మారెళ్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కీలక దశకు చేరుకుంది. ఈ నెల 23న మారెళ్లపాడు లిఫ్టును స్విచ్ ఆన్ చేసి గోదావరి జలాలను తుమ్మలచెరువులోకి ప్రవహింపజేయనున్నట్లు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రకటించారు. రైతులు, రైతు కూలీలు, స్థానిక ప్రజల సమక్షంలో కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.ఇప్పటికే మారెళ్లపాడు లెఫ్ట్ కెనాల్ ట్రయల్ రన్ విజయవంతం కావడంతో తుమ్మలచెరువుకు గోదావరి జలాలు చేరే ప్రక్రియకు కీలక ముందడుగు పడింది. ఈ ప్రాజెక్టు ద్వారా తుమ్మలచెరువు ఆయకట్టుతో పాటు అశ్వాపురం మండలం పరిసర ప్రాంతాల వ్యవసాయ భూములకు సాగునీటి భరోసా పెరగనుంది.ఈ పథకం ద్వారా వేల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో పనులు చేపట్టారు.

**"ఇది నా రాజకీయ జీవితంలో ఒక మైలురాయి":**

అని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బీడు భూములకు గోదావరి నీరు అందించి రైతులకు రెండు పంటలకు సాగునీటి భరోసా కల్పించడమే లక్ష్యమన్నారు. ప్రాజెక్టు పూర్తితో రైతుల కళ్లలో కనిపిస్తున్న ఆనందమే తమకు అసలైన సంతృప్తి అని తెలిపారు.



**బీఆర్ఎస్‌పై పాయం విమర్శలు:**

మారెళ్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్‌కు గత బీఆర్ఎస్ ప్రభుత్వం శంకుస్థాపన చేసి పనులను పూర్తిచేయకుండా రైతులను నిరాశపరిచిందని ఎమ్మెల్యే ఆరోపించారు. కేవలం శంకుస్థాపనలకే పరిమితం కాకుండా పనులు పూర్తి చేయాల్సిన బాధ్యత అప్పటి ప్రభుత్వంపై ఉందన్నారు. కానీ ప్రాజెక్టును పూర్తి చేయకుండా రైతులపై మొసలి కన్నీరు కార్చిందని రైతులపై సవతి తల్లి ప్రేమ చూపించిందని ఆరోపించారు. అంతేకాకుండా ఆనాడు పూర్తి చేయకుండా కాలయాపన చేసి ఈనాడు అంతా మేమే చేశామని సోషల్ మీడియా వేదిక ప్రచారం చేసుకోవడం ప్రజలు స్థానిక రైతులు గమనిస్తున్నారని ఎమ్మెల్యే పాయం గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిపాలనా, ఆర్థిక అనుమతు లు, అవసరమైన నిధులు సమకూర్చి పనులను వేగవంతం చేసిందని చెప్పారు. అడిగిన వెంటనే ప్రాజెక్టు పూర్తి చేసేందుకు అన్ని రకాల అనుమతులు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. "రాజకీయాల్లో మాట లు శాశ్వతం కాదు.. రైతులకు చేసిన పని శాశ్వతం" అని పాయం వ్యాఖ్యానించారు. రైతుల ప్రయోజనమే ప్రాధాన్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.

**మంత్రుల రాకకు ఆహ్వానం:**

23న జరిగే కార్యక్రమానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులను ఆహ్వానిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. గోదావరి జలాలకు జలహారతి, ప్రత్యేక పూజలు నిర్వహించి రైతులతో కలిసి ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు చెప్పారు.

**తర్వాత కుడికాలువపై దృష్టి:**

మారెళ్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్ కుడికాలువ పనులకు కూడా త్వరలో పరిపాలనా అనుమతులు, అవసరమైన నిధులు సాధించి పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే ప్రకటించారు. ఎడమ, కుడి కాలువల ద్వారా అశ్వాపురం మండలంలోని మరిన్ని వ్యవసాయ భూములకు గోదావరి జలాలను అందించడమే లక్ష్యమన్నారు.

**రైతులదే ఈ విజయమని ఎమ్మెల్యే పాయం:**

ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చిన రైతులు, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజలకు పాయం వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు. 23న జరిగే ప్రారంభ కార్యక్రమానికి రైతులు, రైతు కూలీలు, ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. "రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది. వ్యవసాయం దండగ కాదు.. పండుగ అని నిరూపించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం" అని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు.

# రావులపల్లి దాతృత్వం అభినందనీయం

## మున్సిపల్ చైర్మన్ చిన్న వెంకటరెడ్డి

## జడ్పీహెచ్ఎస్ లో 1.10 లక్షలతో రక్షిత మంచినీటి సదుపాయం



**నేరేడుచర్ల సెప్టెంబర్ 21( జనంసాక్షి):** ప్రముఖ పారిశ్రామికవేత్త రావులపల్లి ప్రసాద్, అరుణ దంపతుల దాతృత్వం అభినందనీయమని నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి అన్నారు, సోమవారం స్థానిక పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రావులపల్లి ప్రసాద్ అరుణ దంపతుల కుమార్తె అల్లుడు గాయత్రి సంతోష్ ల కూతురు వేదాన్ని జన్మదిన సందర్భంగా 1.10 లక్షలతో ఏర్పాటు చేసిన రక్షిత మంచినీటి ఆర్.ఓ ప్లాంటును ప్రారంభించిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రావులపల్లి ప్రసాద్ గతంలో నేరేడుచర్లలో జీవించి ప్రస్తుతం వ్యాపార రిత్యా బెంగళూరులో స్థిరపడినప్పటికీ మరచిపోకుండా ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ సహాయ సహకారాలు అందిస్తున్నారని, గతంలో వైకుంఠ రథం, ఫ్రీజర్లు, పారిశుద్ధ సిబ్బందికి సన్మానం,పలు విద్యాలయాలకు,దేవాలయాలకు విరాళాలు అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారని పేర్కొన్నారు, రావులపల్లి ప్రసాద్ మాట్లాడుతూ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతి సంవత్సరం 50 వేల రూపాయల స్కాలర్షిప్ లు అందజేస్తానని ప్రకటించారు, అంతే కాకుండా మాజీ సర్పంచ్ కొణతం సత్య నారాయణరెడ్డి క్రీడా సామాగ్రి కొనుగోలుకు 20 వేల రూపాయలు విరాళంగా ఇవ్వనున్నట్లు తెలిపారు,మొదట జన్మదిన జరుపుకుంటున్న వేదాన్ని నివిద్యార్థులు పూలతో ఘన స్వాగతం పలికారు, అనంతరం కేక్ కట్ చేశారు, ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు అధ్యక్షత వహించగా,మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి, కమిషనర్ చెన్న బోయిన నాగరాజు కౌన్సిలర్లు ఇంజమూరు శ్రీకాంత్, యారవ లక్ష్మి, కొణతం మంజుల, తాళ్ల లావణ్య, నన్నెప్పంగ శ్రీనివాస్, ఎం.డి కలీం, బొలిశెట్టి లక్ష్మీనారాయణ, వింజమూరు వెంకటమ్మ, కో ఆప్షన్ సభ్యులు ఖాదర్, అలక శ్రవణ్, పొనుగోటి శోభ, షేక్ మొగలాబి, మండల విద్యాధికారి బాలు నాయక్, మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లంశెట్ల రమేష్ బాబు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, శ్రీవాణి స్కూల్ ప్రిన్సిపల్ కొణతం సీతా రామరెడ్డి, రాచకొండ రామ్మోహన్ రావు, పోరెడ్డి శ్రీరామ్ రెడ్డి, సరికొప్పుల నాగేశ్వరరావు,సుంకరి క్రాంతి కుమార్, సుంకర ప్రదీప్తి, నిమ్మగడ్డ సుబ్బారావు, నిమ్మగడ్డ అన్నపూర్ణ, నాగండ్ల వెంకటేశ్వరరావు, డాక్టర్ బెనర్జీ, దుర్గాప్రసాద్, నామ సత్యనారాయణ ప్రసాద్, కుంకు శ్రీనివాసరావు, బాల వెంకటేశ్వర్లు, భువనగిరి అంజయ్య, జూలూరు అశోక్, నీలా రామ్మూర్తి, చిలక రాజు శీను, బాలెన సైదులు, కొప్పు లక్ష్మీనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## కేసీ గుప్తా ఆశయ సాధనలో శ్రీవాసవి రక్షణ కవచం

**సూర్యాపేట (జనంసాక్షి):** పేద ఆర్యవైశ్యులకు సేవలు అందించాలనే లక్ష్యంతో ఆనాడు వాసవి క్లబ్ లు స్థాపించి ఎంతోమంది పేదలకు సహకారం అందించిన స్వాతంత్ర సమరయోధులు, వాసవి క్లబ్ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రసేన గుప్తా ఆశయ సాధనలో సూర్యాపేట శ్రీ వాసవి రక్షణ కవచం కూడా పనిచేస్తుందని శ్రీవాసవి రక్షణ కవచం గౌరవ సలహాదారులు తప్పీ గాంధీ, కలకోట లక్ష్మయ్య తెలిపారు.సోమవారం శ్రీవాసవి రక్షణ కవచం నిర్వాహకులు బచ్చు పురుషోత్తంతో కలిసి జిల్లా కేంద్రంలోని పొట్టి శ్రీరాములు సెంటర్ లోని కేసి గుప్తా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేటలో శ్రీ వాసవి రక్షణ కవచం స్థాపించి పేద ఆర్యవైశ్యులకు విద్య, వైద్యం, ఆర్థికంగా సహకారం అందిస్తుందని తెలిపారు.స్వాతంత్ర సమరయోధులు కేసి గుప్తా మనవడు సందీప్ గుప్త శ్రీవాసవి రక్షణ కవచంకు 12 వేల రూపాయల ఆర్థిక సహకారం అందించారని తెలిపారు. శ్రీవాసవి రక్షణ కవచం ద్వారా నెలకు రూపాయలు 100 చొప్పున దాతల నుండి విరాళం సేకరించి ప్రతి నెల ఒక పేద ఆర్యవైశ్య కుటుంబానికి సహకారం అందిస్తున్నట్లు తెలిపారు.ఇటీవల నీల స్వరాజ్యలక్ష్మి కాలు ఆపరేషన్ నిమిత్తం పదివేల రూపాయలు ఆర్థిక సహకారం అందించినట్లు చెప్పారు.ఇప్పటివరకు శ్రీవాసవి రక్షణ కవచంలో సుమారుగా 180 మంది సభ్యులు స్వచ్ఛందంగా చేరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీవాసవి రక్షణ కవచం సభ్యులు కందిమల్ల మధుసూదన్ ,చల్లా సత్యనారాయణ, సోమ ప్రవీణ్ కుమార్, గుడిపాటి రమేష్, జర్నలిస్ట్ కృష్ణయ్య, తల్లాడ కృష్ణమూర్తి, వీరవెల్లి ఉమ తదితరులు పాల్గొన్నారు.

## నిదానపల్లి పైలెట్ గ్రామంగా సమగ్ర భూ రీ-సర్వేకు శ్రీకారం

**రామన్నపేట, సెప్టెంబర్ 21 (జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర భూ రీ-సర్వే కార్యక్రమం రామన్నపేట మండలంలోని నిదానపల్లి గ్రామంలో పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ నారపాక మాధవి యాదయ్య, మాజీ సర్పంచ్ గుత్తా నరసింహారెడ్డి హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు, ప్రతి ఎకరా భూమికి స్పష్టమైన హద్దులు నిర్ణయించి రైతులకు భరోసా కల్పించేందుకే ఈ రీ-సర్వే చేపడుతున్నామని తెలిపారు. రైతులందరూ సహకరించి తమ భూముల పత్రాలతో సర్వేలో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు ఆర్ఐ శోభ, సర్వేయర్ సోనీ, జూనియర్ అసిస్టెంట్ సుగుణాకర్, జీపీఓ లక్ష్మీదేవి, లైసెన్స్ సర్వేయర్ నవీన్ మరియు గ్రామానికి చెందిన రైతులు బొడిగ రంగయ్య, గుత్తా సుధాకర్ రెడ్డి, కడారి ఆంజనేయులు, వర్కల రవి, వర్కాల చంద్రయ్య, నారపాక రమేష్, నారపాక రాజు తదితరులు పాల్గొన్నారు.

## 24వ వార్డు శ్రామిక్ నగర్ లో వసతుల కరువు

- సిసి రోడ్లు, వీధిలైట్లు, డ్రైనేజీలు వెంటనే ఏర్పాటు చేయాలి
- రైస్ మిల్లుల నుండి వెదజల్లే బూడిదను నివారించాలి
- తక్షణమే సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలి
- 24వ వార్డ్ కాలనీ ప్రజలు



**హుజూర్‌నగర్, సెప్టెంబర్ 21 (జనంసాక్షి):** పట్టణంలోని 24వ వార్డు శ్రామిక్ నగర్ లో తక్షణమే సిసి రోడ్లు, వీధి దీపాలు, డ్రైనేజీలు వెంటనే ఏర్పాటు చేయాలని 24 వ వార్డు శ్రామిక్ నగర్ కాలనీవాసులు కోరారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో కాలనీవాసులు తమ వార్డు సమస్యలను పరిష్కరించాలని ధర్నా నిర్వహించిన అనంతరం మున్సిపల్ కమిషనర్ కె. సతీష్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రామిక నగర్ లో రోడ్డు, విద్యుత్, డ్రైనేజీ నిర్మించి కాలుష్య సమస్యలను నివారించాలన్నారు. కాలనీ రోడ్డు చిన్నదిగా, గుంతలమయంగా ఉండటంతో ట్రాక్టర్లు, లారీలు వెళ్తున్నప్పుడు దుమ్ము లేచి ఇబ్బందిగా మారింది. తాజాగా 150 వడ్ల బస్తాల ఓవర్‌లోడ్‌తో వెళుతుండగా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తులపై పడి ఒకరికి చేయి విరిగి, బైక్ ధ్వంసమైందని వారు ఆరోపించారు. రాత్రి వేళల్లో స్ట్రీట్ లైట్లు లేకపోవడంతో మహిళలు, పిల్లలు భయాందోళనకు గురవుతున్నారన్నారు. తమ వీధిలో సొంత ఖర్చుతో వైర్లు లాగి లైట్లు ఏర్పాటు చేసుకున్నామన్నారు. సమీపంలోని రైస్ మిల్లుల నుండి వస్తున్న ధూళి, వడ్ల పొట్టు, నల్ల బూడిద కాలనీపై పడి ఆహారం, తాగునీరు కలుషితమవుతున్నాయని, కంటి సమస్యలు, శ్వాసకోశ వ్యాధులు వస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డును వెడల్పు చేసి సీసీ రోడ్డు నిర్మించాలని, శాశ్వత స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని, రైస్ మిల్లుల కాలుష్యంపై చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు ఉన్నతాధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో అమరబోయిన వెంకటాచలం, నాగేంద్రబాబు, పగిళ్ల సోమేశ్, ఆవారి నరసింహారావు, గుంజ రాంబాబు, గుంజి వెంకన్న, చింతల చిన్ని , గోపి, కిరణ్,చింతలఎంకమ్మ, మంగమ్మ, కిషోర్, చింతల సైదులు, గుంజ సైదులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి


## కలెక్టర్ చంద్రశేఖర్

**నల్లగొండ ప్రతినిధి, సెప్టెంబర్ 21,(జనంసాక్షి):** ప్రజావాణి ద్వారా అందిన ఫిర్యాదుల పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు.అనంతరం అధికారులతో నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్‌లో లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ఇందులో భాగంగా జిల్లా కేంద్రంతో పాటు డివిజన్, మండల కేంద్రాల్లోనూ ప్రజావాణి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అన్ని స్థాయిల్లో ఫిర్యాదుల పరిష్కారాన్ని ప్రత్యేక అంశంగా పరిగణించి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పరిష్కరించిన ఫిర్యాదుల వివరాలను ఫిర్యాదుదారులకు తెలియజేయాలని, పరిష్కారం సాధ్యం కాని ఫిర్యాదుల విషయంలో కారణాలను కూడా వారికి వివరించాలని సూచించారు.ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదును తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.ఈ సోమవారం ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు 54, ఇతర శాఖలకు 75 కలిపి మొత్తం 125 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా తొమ్మిదవ రాష్ట్రీయ పోషణ మహా కార్యక్రమంపై రూపొందించిన గోడ పత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డీఆర్‌డీఓ శేఖర్ రెడ్డి, డీఆర్ఓ దశరథ్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# విఘ్నేశ్వరుని ఆశీస్సులతో విఘ్నాలన్ని తొలగిపోవాలి

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి



**సూర్యాపేట (జనంసాక్షి):** విఘ్నేశ్వరుని ఆశీస్సులతో విఘ్నాలన్ని తొలగిపోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ సమీపంలో గణేష్ నవరాత్రో త్సవాలలో భాగంగా లయన్ వాడి యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుని విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కొప్పుల కార్తిక్ రెడ్డి, మాలోత్ రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. గణేష్ నవరాత్రోత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ కౌన్సిలర్ గండూరి రమేష్, దేవయ్య, విగ్రహదాత దారోజు భాగ్య రాజు, మలోత్ రాజు, కొత్త మల్లి, పాల్వాయి రాము, మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ అబ్దుల్ కరీం, జిల్లా కాంగ్రెస్ నాయకులు పందిరి మల్లేష్, రాపర్తి నాగరాజు, చిత్తలూరి జానయ్య, బొల్లెం వెంకన్న, కోడి కిరణ్, నర్సింగ్ కిరణ్, పిల్లల నాగరాజు,రావుల రమేష్, బూర సత్యనారాయణ, కిషోర్, నాని, యాసర్,నితిన్, చందు,రాము, శివ, సందీప్, ఉపేందర్, సాయిగణేష్, మణి తదితరులు పాల్గొన్నారు.



## వినాయకుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

సూర్యాపేట(జనంసాక్షి): ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని మున్సిపల్ కౌన్సిలర్లు నామా అరుణ ప్రవీణ్, బత్తుల ఝాన్సీ రమేష్, గాలి సాయికిరణ్ అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని శ్రీశ్రీ నగర్ లో గజదంత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల ఆరవ వార్షికోత్సవ సందర్భంగా నెలకొల్పిన గణనాథుని విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కౌన్సిలర్ గాలి సాయికిరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు.వినాయకుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలన్నారు.అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని అన్నారు.ఈ కార్యక్రమంలో విగ్రహ దాతలు వెంకట బుచ్చేశ్వరరావు సుభాషిణి , పిశిక సత్యనారాయణ మంజుల, రామసాని సోమయ్య, పల్సా మల్సూర్ గౌడ్, దూలం నగేష్,నిఖిల్, పిశికరాహుల్, హజారి విశాల్, భాను ప్రకాష్, బేతు వేణు, యూత్ సభ్యులు,నాయకులు,వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## విజయవంతంగా అన్నప్రసాద వితరణ

### ఉత్సవ పోషకులకు ఘన సన్మానం

ఆత్మకూర్ (ఎం):జనంసాక్షి

మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న విఘ్నేశ్వర స్వామి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం అర్చన, ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా నంగునూరి రమేష్?జ్యోతి దంపతులు, దేవరకొండ శ్యామ్?స్వప్న దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఉత్సవ పోషకులు పైళ్ల రవి (తండ్రి మల్లయ్య)ను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. అనంతరం ఉత్సవ పోషకుల సహకారంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, ప్యాక్స్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి, చైర్మన్ పైళ్ల దామోదర్‌రెడ్డి, ఉత్సవ పోషకులు, ఆలయ కమిటీ సభ్యులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, యువజన సంఘాల ప్రతినిధులు, అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు

హాలియా: సెప్టెంబర్ 21 జనంసాక్షి

హాలియా మున్సిపాలిటీ పరిధిలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుడు, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు డాక్టర్ కుకుడాల ఆంజనేయులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. బాపూజీ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆయన సేవలు, త్యాగాలు, సామాజిక నిబద్ధత నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో పద్మశాలి సంఘం కార్యదర్శి గడ్డం రమణయ్య, కోశాధికారి నామిని సుధాకర్, గౌరవ సలహాదారులు కొంగరి రమణయ్య, కొంగరి రవి, యువజన సంఘం అధ్యక్షుడు గద్దె నాగరాజు, గుజ్జరి నవీన్, మాషిని యాదగిరి, అయిటిపాముల హరిబాబు, రాము, గడ్డం కృష్ణయ్య, నామిని ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి భవన్ నిర్మాణ కమిటీ అధ్యక్షుడిగా సంగయ్య



మేళ్లచెరువు జనంసాక్షి

మేళ్లచెరువులో నూతనంగా నిర్మించనున్న ఆర్యవైశ్యుల వాసవి భవన్ నిర్మాణ కమిటీ అధ్యక్షుడిగా గోళ్ళ సంగయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మేళ్లచెరువు ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు వరగాని నాగరాజు తెలిపారు ఈ మేరకు సోమవారం జరిగిన ఆర్యవైశ్యుల సమావేశంలో అందరి ఏకాభిప్రాయం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. నూతన అధ్యక్షుడు గోళ్ళ సంగయ్య మాట్లాడుతూ అందరి సహాయ సహకారాలతో, వాసవిభవ నిర్మాణం త్వరలో పూర్తి చేస్తానని, అలాగే నిర్మాణ కమిటీలో సభ్యులు కూడా త్వరలో నియమిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొప్పురావూరి విజయశంకర్, తవి డిశెట్టి నాగేశ్వరరావు, మాశెట్టి సర్వేశ్వరరావు, కొప్పురావూరి సుబ్రహ్మణ్యం, నాళ్ళ రామారావు, దాసా శంబయ్య, గుండా మోహన్ రావు, నకి రికంటి శ్రీనివాసరావు, నకరికంటి గురునాథం, కలవల వెంకటేశ్వర్లు, గోళ్ళ శ్రీను, ఊటుకూరు లక్ష్మీపతి, విడాల పురుషోత్తం, ఓరుగంటి నరసింహారావు, తూములూరి ఆదిత్య, వంకాయల గురునాథం, నాళ్ల సతీష్, రాచమడుగు సాంబశివరావు, మారం ప్రసాదరావు, అధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## యువత హక్కుల కోసం పోరాడాలి

### ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్

చౌటుప్పల్ సెప్టెంబర్ 21(జనంసాక్షి)

యువత హక్కుల కోసం పోరాడాలని ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్ అన్నారు.చౌటుప్పల మండలం జై కేసారం,కుంట్ల గూడెం, ఎస్ .లింగోటం పలు వినాయక మండపాలను సందర్శించారు. భక్తులు ఘనంగా స్వాగతం పలికి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇ ఎల్ వి భాస్కర్ మాట్లాడుతూ రానున్న కాలంలో శివన్న గూడెం ప్రాజెక్టు త్వరగా పూర్తి చేయాలని మునుగోడు దేవరకొండ నియోజకవర్గం ప్రజలను భూములను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా రాచకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ప్రతిపాదించి ప్రభుత్వం నిధులు కేటాయించి చౌటుప్పల్ నారాయణపురం మండలాల ప్రజలను ఆదుకోవాలని అన్నారు. లేనిపక్షంలో రానున్న రోజులలో చేసే పోరాటాలలో యువత ప్రజలు పాల్గొని తమ హక్కులను సాధించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్, జై కేసారం, కుంట్ల గూడెం సర్పంచ్లు సమిరెడ్డి భారతమ్మ జనార్దన్ రెడ్డి, అన్నాలపు నరేష్, ఉప సర్పంచ్ బోదాస్ స్వాతి వెంకటేష్ ఫౌండేషన్ సభ్యులు పలువురు నాయకులు భక్తులు పాల్గొన్నారు.





## కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివి

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట, సెప్టెంబర్ 21 (జనంసాక్షి):

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ తన మంత్రి పదవినే త్యాగం చేసిన త్యాగశీలి అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వీరేశం పేర్కొన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో స్వాతంత్ర్య సమరయోధులు, పద్మభూషణ్ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. బాపూజీ చూపిన మార్గం, చేసిన సేవలు నేటి తరానికి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమన్నారు. వారి ఆశయాలను కొనసాగించడమే మనం వారికి ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పున్న జగన్మోహన్, జిల్లా డిసిసి జనరల్ సెక్రెటరీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి, వలిగొండ రామన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి, జినుకల ప్రభాకర్, గుత్త నర్సిరెడ్డి, జెల్లా వెంకటేష్ , శంబాల వెంకటేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు కృషి చేయాలి

### ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్

చౌటుప్పల్ సెప్టెంబర్ 21(జనం సాక్షి)

తెలంగాణ ఉద్యమ నేత స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్ అన్నారు. చౌటుప్పల్ లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటం, ప్రజాసేవను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఆయన ఆశయాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు.

## ప్రధానమంత్రికి లక్ష పోస్టు కార్డుల ఉద్యమానికి ఆర్యవైశ్యుల మద్దతు

సూర్యాపేట (జనంసాక్షి): సూర్యాపేట మీదుగా రైల్వే లైన్ సాధించే దిశగా రైల్వే సాధన సమితి ఆధ్వర్యంలో గత పది రోజులుగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద ప్రధానమంత్రికి లక్ష పోస్టు కార్డుల ఉద్యమం కొనసాగుతుంది.అందులో భాగంగా సోమవారం శ్రీవాసవి రక్షణ కవచం సభ్యులు పోస్ట్ కార్డు ఉద్యమానికి మద్దతు పలుకుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉత్తరాలు వ్రాశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేట ప్రజలు ఎన్నో ఏళ్లుగా కలలు కంటున్న రైల్వే లైన్ మార్గం కలగానే మిగిలిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చిన రైలు మార్గం కొంతమంది స్వార్థపరుల ఆలోచనలతో దారి మళ్లుతున్న రైలు మార్గాన్ని సూర్యాపేట దిశగా ప్రయాణించే వరకు ఉద్యమాలు నిర్వహిస్తూనే ఉంటామని తెలిపారు. ప్రధానమంత్రికి చేరే విధంగా లక్ష కార్డుల ఉద్యమంలో ప్రజలంతా స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రైల్వే సాధన సమితి నిర్వాహకులు రాచూరి ప్రతాప్, సముద్రాల



రాంబాబు, కన్నె మంజుల, శ్రీవాసవీ రక్షణ కవచం సభ్యులు తప్పీ గాంధీ, కలకోట లక్ష్మయ్య ,చల్లా సత్యనారాయణ, బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# బుల్లెట్ ట్రైన్ ఉద్యమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

## 39వ రోజు రిలే నిరాహార దీక్షలో కూర్చున్న కుమ్మరి సంఘం నాయకులు



**సూర్యాపేట (జనంసాక్షి):** సూర్యాపేట జిల్లా ప్రజల చిరకాల వాంఛ సూర్యాపేట రైలు కలను సాకారం చేసేందుకు బుల్లెట్ సాధన సమితి అఖిలపక్షాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని వస్త్ర వ్యాపారుల సంఘం జిల్లా అధ్యక్షులు గందూరి శంకర్, రాష్ట్ర కుమ్మరి సంఘం నియోజకవర్గ కన్వీనర్ సలిగంటి శ్రీనివాస్ అన్నారు.సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ సాధన లక్ష్యంగా జిల్లా కేంద్రంలోని రైతు బజార్ లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షల్లో 39వ రోజు కార్యక్రమంలో కుమ్మరి సంఘం నాయకులు పాల్గొన్నారు.మొదట సూర్యాపేటకు కేటాయించిన బుల్లెట్ ట్రైన్ అలైన్మెంట్ మార్చడం సరికాదన్నారు.కేంద్ర ప్రభుత్వం మొదట కేటాయించిన ప్రకారం సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ అలైన్మెంట్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ విషయంలో జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు కలుగచేసుకుని సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.బుల్లెట్ ట్రైన్ సాధన సమితి అఖిలపక్షాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉద్యమానికి తమ కుమ్మరి సంఘం సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆ సంఘ నాయకులు తెలిపారు. ఈ దీక్షల్లో కుమ్మరి సంఘం నియోజకవర్గ ఇన్చార్జ్ సలిగంటి వీరేందర్, పట్టణ అధ్యక్షులు సలిగంటి నాగయ్య,సలిగంటి రామారావు, కంభంపాటి మధుసూదన్,కాసుల లింగయ్య, అరూరి శివ, మరిపడగ నాగరాజు, జానకి రాములు, సిరికొండ నాగయ్య, సలిగంటి గణేష్, సిలువేరు నరసింహ, నిమ్మనగోటి వెంకన్న, దూకుంట్ల మధుసూదన్, కల్వగిరి రాంబాబు, నీలకంఠం వెంకటేశ్వర్లు, రావులపెంట నవీన్, రావిరాల యాదగిరి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసిన హుజూర్‌నగర్ ముస్లిం మైనార్టీ నాయకులు

**హుజూర్ నగర్, సెప్టెంబర్ 21 (జనంసాక్షి):** పట్టణంలో అపరిష్కృతంగా ఉన్న ముస్లిం మైనార్టీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ముస్లిం మైనార్టీ నాయకులు సోమవారం రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పట్టణంలోని మైనార్టీల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు ఎండి అజీజ్ పాషా, ఎంఎ అబ్దుల్ మజీద్, ఎస్కె మన్సూర్ అలీ, ఎస్కె బిక్షన్ సాహెబ్, సమ్మెట సుబ్బరాజు, ఎస్కె ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

## నడికుడ గ్రామంలో ప్రజల తాగునీటి అవసరాల కోసం నూతన బోరు

**గుర్రంపోడు, సెప్టెంబర్ 21, (జనంసాక్షి)** గుర్రంపోడు మండల పరిధిలోని నడికుడ గ్రామంలో గ్రామ ప్రజల తాగునీటి అవసరాలను శాశ్వతంగా తీర్చడం కోసం నూతనంగా ఒక బోరును వేయించారు. గ్రామ శివారులో మరియు అంతర్గత ప్రాంతాలలో నీటి ఎద్దడి తలెత్తకుండా, ప్రజలకు నిరంతరం సురక్షితమైన నీరు అందించాలనే ఉద్దేశంతో ఈ ముందస్తు చర్యలు చేపట్టారు.గ్రామ సర్పంచ్ దాసరి ముత్తమ్మ, ఆమె కుమారుడు దాసరి సైదులు ప్రత్యేక చొరవ తీసుకొని, వార్డు సభ్యులు మరియు గ్రామ పెద్దలతో మాట్లాడి ఈ నూతన బోరు పనులను దగ్గరుండి పర్యవేక్షించి విజయవంతంగా పూర్తి చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామంలోని ప్రతి ఇంటికీ, ప్రతి వార్డుకూ తాగునీటి ఇబ్బంది లేకుండా చూడటమే తమ ప్రథమ ప్రాధాన్యత అని, రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులతో నడికుడ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఆమె అన్నార.గత కొంతకాలంగా తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నామని, ఇప్పుడు నూతనంగా బోరు వేయించడంతో తమ నీటి కష్టాలు చాలా వరకు తీరనున్నాయని గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించి బోరు వేయించిన సర్పంచ్ దాసరి ముత్తమ్మ, ఆమె కుమారుడు దాసరి సైదులుకు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు, స్థానిక యువకులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ స్మారక కేంద్రం ఏర్పాటు చేయాలి



సూర్యాపేట (జనంసాక్షి): ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఆయన జీవిత చరిత్ర, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పోషించిన కీలక పాత్ర, సామాజిక ఉద్యమాల నిర్మాణంలో చేసిన కృషి, స్వాతంత్ర్యోద్యమంలో ఆయన అనుభవాలు, ప్రజాసేవను భవిష్యత్ తరాలకు అందించేలా హైదరాబాద్‌లో ప్రభుత్వం కొండా లక్ష్మణ్ బాపూజీ స్మారక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని చేనేత సహకార సంఘం డైరెక్టర్ యలగందుల సాయినేత కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 97 ఏళ్ల వయసులోనూ ఢిల్లీ వీధుల్లో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆకలితో నిలబడి దీక్ష చేసిన అలుపెరగని పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. తెలంగాణ కోసం జీవితాంతం పోరాడిన ఆయన త్యాగాలు, సేవలు, ఉద్యమ స్ఫూర్తిని నేటి యువతకు, భావితరాలకు పరిచయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.బాపూజీ నివాసమున్న జలదృశ్యం మార్గానికి కొండా లక్ష్మణ్ బాపూజీ మార్గ్ గా నామకరణం చేయాలని అన్నారు.తెలంగాణలోని ఏదైనా ఒక జిల్లాకు ఆయన పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.అలాగే బాపూజీ జీవిత చరిత్రను రాష్ట్ర పాఠ్యపుస్తకాలలో చేర్చి, ఆయన ఉద్యమ ప్రస్థానం గురించి విద్యార్థులకు తెలియజేయాలని అన్నారు.జాతీయస్థాయిలో ఆయన సేవలను స్మరించుకునేలా కొండా లక్ష్మణ్ బాపూజీ జాతీయ అవార్డు ఏర్పాటు చేసి, ప్రతి సంవత్సరం సామాజిక సేవ, ప్రజా ఉద్యమాలు, చేనేత రంగం, తెలంగాణ అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన వారికి ఈ పురస్కారాన్ని అందించాలని సూచించారు.కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలకు జాతీయస్థాయిలో తగిన గుర్తింపు కల్పించే దిశగా పద్మశ్రీ వంటి జాతీయ పురస్కారం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు.సాధారణ నిబంధనల ప్రకారం మరణానంతరం పద్మ పురస్కారాల విషయంలో ఉన్న పరిమితులను పరిగణనలోకి తీసుకుంటూనే, బాపూజీ విశిష్ట సేవలను గుర్తించి ప్రత్యేకంగా పరిశీలించే మార్గాలను కేంద్ర ప్రభుత్వం అన్వేషించాలని విజ్ఞప్తి చేశారు.తెలంగాణ సాధన కోసం జీవితాంతం పోరాడిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చరిత్రను భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలిపేలా ఆయన పేరుతో స్మారక కేంద్రం, జాతీయ అవార్డు, జిల్లాకు నామకరణం వంటి కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టాలని కోరారు.

## భువనగిరిలో గరుడ వస్త్ర సిల్క్స్ షోరూమ్ ప్రారంభోత్సవం

### కుటుంబ సమేతంగా షాపింగ్‌కు సరికొత్త వేదిక

### ముఖ్య అతిథిగా సినీ నటి మీనాక్షి చౌదరి



**భువనగిరి, సెప్టెంబర్ 21(జనంసాక్షి)** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో గరుడ వస్త్ర సిల్క్స్ నూతన షోరూమ్ సోమవారం రోజు ఘనంగా ప్రారంభమైంది. భువనగిరి మెయిన్ రోడ్డులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణం పక్కన ఏర్పాటు చేసిన "గరుడ వస్త్ర సిల్క్స్?ఫ్యామిలీ షాపింగ్ మాల్" ను ప్రముఖ సినీ నటి మీనాక్షి చౌదరి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసిన తరువాత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతి నిధులు , ప్రముఖులు , ఫ్యాషన్ ప్రియులు , వ్యాపార వేత్తలు , స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్ని షాపింగ్ చేశారు.జక్కా రఘునందన్ రెడ్డి, అనంత్ రెడ్డి , జక్కా శ్యామంతక మణి , జక్కా మానీషా , జక్కా శ్రేయ ఆధ్వర్యంలో షోరూమ్ ప్రారంభోత్సవ కార్య క్రమాన్ని నిర్వహించారు. సంప్రదాయ , ఆధునిక దుస్తులతో పాటు కుటుంబంలోని ప్రతి ఒక్కరి అభిరుచులకు అనుగుణంగా విభిన్నమైన ఫ్యాషన్ కలెక్షన్లతో నూతన హంగులతో ఒకే చోట అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని యాజమాన్యం తెలిపింది. గరుడుడి స్ఫూర్తితో..హిందూ పురాణాల్లోని గరుడుడి కథ నుంచి బ్రాండ్ తత్వానికి స్ఫూర్తి పొందినట్లు యాజమాన్యం పేర్కొంది. ఈ షాపింగ్ మాల్ను మొదటగా మహబూబ్నగర్ జిల్లా ఘట్కేసర్ మండల కేంద్రంలో ప్రారంభించుకొన్న అనంతరం తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంకు అతి సమీపం యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రారంభించామని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమృతం కోసం గరుడు చేసిన పోరాటం , ఆయన కు ప్రతీకలుగా భావించే బలం , భక్తి , కరుణ , నిస్వార్థ ప్రేమ వంటి విలువలను తమ సంస్థ లోనూ ప్రతిబింబించేలా ముందుకు సాగుతున్నట్లు వివరించింది. కుటుంబాల్లో ప్రేమ , ఐక్యత , అనుబంధాలను మరింత బలోపేతం చేసే విలువలను భవిష్యత్ తరాలకు అందించాలన్నదే తమ లక్ష్యమని పేర్కొంది.

**అన్ని వర్గాల వారికి విస్తృత కలెక్షన్లు**

షోరూమ్‌లో వివిధ సందర్భాలకు అను గుణంగా చీరలు , సంప్రదాయ దుస్తులు , ఆధునిక వస్త్రాలు , కుటుంబ సభ్యుల కోసం విభిన్న ఫ్యాషన్ కలెక్షన్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. నాణ్యత , అందం , వైవిధ్యం , తాజా ఫ్యాషన్ ట్రెండ్స్‌ను ఒకే వేదికపై అందించేలా షోరూమ్‌ను తీర్చిదిద్దినట్లు చెప్పారు.ఈ సందర్భంగా గరుడ వస్త్ర సిల్క్స్‌కు చెందిన జక్కా రఘునందన్ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి పరిసర ప్రాంతాల ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి నూతన షోరూమ్‌ను సందర్శించి ప్రత్యేక కలెక్షన్లతో పాటు ప్రారంభోత్సవ ఆఫర్లను సద్వినియోగం చేసు కోవాలని కోరారు. కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్రావు , స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి , మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీనివాణి , వైస్ చైర్‌పర్సన్ పోతంశెట్టి మంజుల , జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ ధవలిశ్ ఉర్ రహ్మాన్ చిష్తీ , మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖ , కౌన్సిలర్లు నకోటి నాగేష్ , జలిగం విఘ్నేష్ , పిఎసిఎస్ చైర్మన్ పకీరు కొండల్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక ఆఫర్లు , ఆకర్షణీయమైన లాంచ్ ప్రమోషన్లను అందిస్తున్నట్లు యాజమాన్యం తెలిపింది. భువనగిరి ప్రజలకు కుటుంబ సమేతంగా షాపింగ్ చేసేందుకు నూతన అనుభూతిని అందించడమే తమ లక్ష్యమని పేర్కొంది.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

చౌటుప్పల్ సెప్టెంబర్ 21(జనం సాక్షి) అకాల మరణం పొందిన చిరకాల స్నేహితుని కుటుంబానికి అండగా మేమున్నామంటూ ముందుకువచ్చి ఆర్థిక సహాయం అందించారు సాటి పూర్వ విద్యార్థి మిత్రులు. చౌటుప్పల్ మండల పంతంగి గ్రామానికి చెందిన బర్కం అంజి ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న 2002–03 లో పదవ తరగతి బ్యాచ్ మిత్రులు తమవంతుగా మిత్రుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించారు. రూ. 70100 సేకరించిన నగదును చెక్కు రూపంలో కుటుంబ సభ్యులకు అందజేశారు. సందర్భంగా పలువురు స్నేహితులు మాట్లాడుతూ.. ఈ లోకంలో స్నేహానికి మించిన బంధం మరొకటి లేదని అందరితో మమేకమై కలివిడిగా కష్టసుఖాలను పాలుపంచుకునే ఆప్త మిత్రుడు దూరమవ్వడం చాలా బాధాకరమన్నారు. భౌతికంగా మా మధ్య లేకపోయినా అతని భావాలు మాపై చూపించిన ఆధారాభిమానాలు ఏనాటికి చెరగని స్మృతులుగా మా మధ్య మెదలాడుతూనే ఉంటాయన్నారు. మిత్రుడు అంజి కుటుంబానికి ఎల్లవేళలా తమవంతుగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో ఆనగంటి వెంకటేశం, కాకి సుందర్, నందగిరి లింగస్వామి, మాటూరు రవి, బొడిగె మహేష్, అవిశెట్టి అశోక్, పబ్బు లింగస్వామి, చుక్క రమేష్, లగ్గాని లింగస్వామి, బర్రె శీను, పబ్బు శ్రీను, రోడ్డ భగత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమంబిఅభివృద్ధి ని చూసి ఓర్వలేకనే విమర్శలు..

## గత బిఆర్ఎస్ పాలనపై ప్రస్తుత ప్రజాపాలనపై చర్చకు టిఆర్ఎస్ నాయకులు సిద్ధమా..

**కనగల్లు, సెప్టెంబర్ 21 (జనంసాక్షి)**
ఇందిరమ్మ ప్రజాపాలన ప్రభుత్వంలో సంక్షేమం అభివృద్ధి జరుగుతు వాటిని చూసి టిఆర్ఎస్ నాయకులు ఓర్వలేకనే కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు అనుపు రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని తేల కంటి గూడెం గ్రామ పరిసరాలలో కరెంటు కోతల వల్లనే వరి పొలాలు ఎండిపోయినాయని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి పరిశీలించి ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఆయన చేసిన విమర్శలపై సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సర్పంచులు పంట పొలాలలు వరద కాలువలను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా అనుపు రెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి సోయలేకుండా ఏ పొలం పరిశీలన చేయాలో ఏది చేయకూడ దో గమనించకుండానే కరెంటు కోతల వలనే పంటలు ఎండిపోయాయని పేర్కొనడం సిగ్గుచేటు అన్నారు. ఆ రైతు నాటిన పొలం బోరు కింద సాగు చేసినది కాదని ఆ పొలం వరద కాలువలపై ఆధారపడి వేసిన పోలమని అప్పటికి కూడా రైతు వర్షాలు సమృద్ధిగా పడి చెరువు నిండితే కాల్వ నీటితో పంట పండుతదని ఉద్దేశంతోనే సాగు చేశారని వారు తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముందుచూపు ఆలోచనతోనే సాగుచేసిన ప్రతి వరి నారు మడి ఎండిపోకుండా చూస్తూ అటు అధికారులను ఇటు ప్రజా ప్రతినిధులను సమన్వయం చేస్తూ ఒక్క రైతు పొలం కూడా ఎండిపోకుండా చూడాలని అధికారులను ఆదేశిస్తున్నారని ఈ సందర్భంగా వారు తెలిపారు. కిసాన్ సెల్ జిల్లా కన్వీనర్ గోలి జగాల్ రెడ్డి మాట్లాడుతూ జగదీశ్ రెడ్డి సందర్శించిన గ్రామంలో మంత్రి సహకారంతో తేల కంటి గూడెం ప్రధాన రోడ్డు వెంట ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం పూర్తయి గృహప్రవేశాలు కూడా జరిగాయని వాటిని చూడడానికి కూడా మీకు మనసు రాకపోవడం , పేదవాడు ఒక మంచి ఇంట్లో నివసిస్తుంటే చూడటం కూడా ఇష్టం లేని వ్యక్తులు అభివృద్ధి గురించి కానీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గురించి కానీ, నల్లగొండ నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి పనుల గురించి గానీ మాట్లాడే నైతిక హక్కు జగదీశ్ రెడ్డి కి లేదన్నారు. నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి, సబ్ స్టేషన్ల నిర్మాణం, ఇందిరమ్మ ఇండ్లు, అరులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డుల మంజూరి లాంటి అభివృద్ధి సంక్షేమ ఫలాలు పేదలకు అందుతుంటే టిఆర్ఎస్ నాయకులకు భవిష్యత్తులో రాజకీయంగా కనుమరుగవుతామేమోనని భయం పట్టుకొని ప్రభుత్వంపై, మంత్రులపై విమర్శలు చేయడం మొదలు పెట్టారని గుర్తు చేశారు. ప్రభుత్వం, అధికారులు ముందుచూపుతోటే ఎలినీవో ప్రభావం ఉందని వర్షాలు కూడా సకాలంలో పడవని రైతులలో అవగాహన కల్పిస్తూ ఆరుతడి పంటలను



వేసుకోవాలని రైతులకు సూచనలు సలహాలు కూడా చేశారని. వర్షాలు సమృద్ధిగా పడకపోవడం కారణంగానే బోరుబావులలో భూగర్భ జలాలు అడుగంటి ఎక్కడో ఒకచోట ఎండిపోయాయే తప్ప కరెంటు కోతల కారణంగా కాదని తెలియజేశారు. నియోజకవర్గంలో ఏ మండలాలలో పత్తి, వరి పంటలను ఎన్ని ఎకరాలలో వేశారు వివరాలతో సహా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఏ జిల్లా సభ్యుడు కే రాజారెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు ఓర్సు పెంటయ్య, సర్పంచులు నర్సింగ్ మురళీధర్ గౌడ్, పోచమల్ల సురేష్, కదిరే సైదులు, పర్సనబోయిన వెంకటేశం, మాజీ సర్పంచ్ గోలి నర్సిరెడ్డి, దీప నరేందర్ రెడ్డి కొరివి శంకర్ గౌరీ నరేష్, బక్క రాజశేఖర్, ఏమి రెడ్డి దిలీప్ రెడ్డి, నాగవెల్లి సైదులు, పోలే విజయ్ కుమార్, వెంకటేశం అజీజ్ తదితరులున్నారు.



## సూర్యాపేటను కరువు జిల్లాగా ప్రకటించాలి

**సూర్యాపేట (జనంసాక్షి):**
జిల్లావ్యాప్తంగా ఎల్ నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావం దృష్ట్యా పంటలు ఎండిపోయి రైతన్నలు దిక్కుతోచిన పరిస్థితుల్లో ఉన్నారని,ప్రభుత్వం వెంటనే సూర్యాపేటను కరువు జిల్లాగా ప్రకటించి రైతాంగాన్ని ఆదుకోవాలని గ్రామీణ పేదల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొనకంచి వీరభద్రయ్య, ఓపిడిఆర్ జిల్లా కార్యదర్శి సుంకరి రమేష్ బాబు, నాయకులు వై.సురేందర్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ ఏడాది సకాలంలో వర్షాలు కురవక పత్తి, కంది, వరి పొలాలు,ఇతర పంటలు ఎండిపోతున్నాయని, భూగర్భ జలాల అడుగంటుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఎల్లంపల్లి, మిడ్ మానేరు ప్రాజెక్టు ద్వారా ఇటీవల వచ్చిన వర్షాలకు వరద నీరు వచ్చిన కోదాడ తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గాలకు గోదావరి జలాలు ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో చెరువులు నింపడం లేదని తెలిపారు. గత ఏడాది నుంచి నీటిపారుదల శాఖ అధికారులకు, జిల్లా యంత్రాంగానికి ఎస్సారెస్పీ నీళ్లు ఇవ్వాలని అనేక పర్యాయాలు వినతి పత్రాలు అందజేసిన నీరు ఇవ్వడం లేదని అన్నారు. మోతె మండలం నామవరం చెరువును రిజర్వాయర్ చేస్తే మునగాల, నడిగూడెం, మోతె, చివ్వెంల, మండలాలకు సాగు, త్రాగునీరుకు ఇబ్బంది ఉండదని ప్రభుత్వం ఆలోచన చేయాలని సూచించారు.గతంలో అధికారులు, ప్రభుత్వం దృష్టికి ఇదే విషయాన్ని తీసుకెళ్లామని గుర్తు చేశారు.ఎల్ నినో ప్రభావం ఉంటుందని పూర్తిస్థాయిలో రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించలేదని అన్నారు. జాతీయ రహదారికి సమాంతరంగా శంషాబాద్,హైదరాబాద్, చౌటుప్పల్, చిట్యాల, సూర్యాపేట, విజయవాడ, అమరావతి మీదుగా బుల్లెట్ ట్రైన్ సదుపాయాన్ని కల్పించాలని కోరారు.అలైన్మెంట్ ను యధావిధిగా ఉంచాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ సౌకర్యం ఉంటే సూర్యాపేట ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని చెప్పారు. రెండు లక్షల లోపు బ్యాంకులో తీసుకున్న రైతుల రుణాలను కూడా మాఫీ చేయాలని కోరారు. సూర్యాపేటను కరువు జిల్లాగా ప్రభుత్వం తక్షణమే ప్రకటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఓపిడిఆర్ నాయకులు, మాజీ ఎంపిటిసి కోడిబండ్లయ్య, అనంతుల యల్లయ్య, ఎడ్ల వెంకన్న, వీరబోయిన వెంకన్న, శిగ రవి, పాలకూరి ఎల్లయ్య, తండు కృష్ణ, మండవ శ్రీను, వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ చేరాల ప్రకాష్‌కు గౌరవ డాక్టరేట్

## సాంస్కృతిక, సేవా రంగాల్లో మూడు దశాబ్దాల విశిష్ట సేవలకు గుర్తింపు

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 21 (జనంసాక్షి):**
సాంస్కృతిక, సేవా రంగాల్లో మూడు దశాబ్దాలుగా విశిష్ట సేవలు అందిస్తున్న భూదాన్ పోచంపల్లికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, జానపద గాయకుడు, రచయిత, దర్శకుడు డాక్టర్ చేరాల ప్రకాష్‌కు అరుదైన గౌరవం దక్కింది. ఆయన సేవలను గుర్తించిన రష్యాలోని మాస్కో రీసెర్చ్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఆదివారం న్యూఢిల్లీలోని మాపిల్ గోల్డ్ ఫైవ్ స్టార్ హోటల్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రముఖుల చేతుల మీదుగా డాక్టర్ చేరాల ప్రకాష్ గౌరవ డాక్టరేట్‌ను అందుకున్నారు. 1996లో ఆదర్శ కళానిలయాన్ని స్థాపించి కళలు, సాహిత్యం, సాంస్కృతిక రంగాల్లో ప్రతిభావంతులను ప్రోత్సహిస్తూ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జానపద కళల పరిరక్షణతో పాటు యువతలో కళల పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు కృషి చేస్తున్నారు. మాస్కో రీసెర్చ్ యూనివర్సిటీ అందించిన ఈ గౌరవంతో ఆయన ఎనిమిదవ గౌరవ డాక్టరేట్‌ను అందుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కళాకారులు,



పాత్రికేయులు, సాహితీవేత్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు డాక్టర్ చేరాల ప్రకాష్‌కు అభినందనలు తెలిపారు.

# 60 ఏళ్లుగా మా స్వాధీనంలో ఉన్న భూమిపై వివాదం..

## ప్రజావాణిని ఆశ్రయించిన గుడిమల్కాపురం గ్రామస్తులు

**సంస్థాన్ నారాయణపురం. సెప్టెంబర్ 21. (జనంసాక్షి):**
గుడిమల్కాపురం గ్రామంలోని 103 సర్వే నంబర్ భూమికి సంబంధించి కొందరు చేస్తున్న ఆరోపణలపై గ్రామస్తులు సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన బాధిత కుటుంబాలతో పాటు గ్రామస్తులను పెద్ద సంఖ్యలో కలెక్టరేట్‌కు తీసుకెళ్లి అధికారులకు తమ వివరణను సమర్పించారు.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. సుమారు 60 సంవత్సరాల క్రితం మన్నే జనార్దన్ రెడ్డి వద్ద నుంచి 103 సర్వే నంబర్‌లోని భూమిని గ్రామానికి చెందిన పలువురు కొనుగోలు చేశారని తెలిపారు. కొనుగోలుకు సంబంధించిన సేల్ డీడ్లు, సాదా బైనామాలు, రెవెన్యూ పట్టాలు తదితర పత్రాలు తమ వద్ద ఉన్నాయని, అనంతరం ఆయా స్థలాలు రెవెన్యూ రికార్డుల్లో ఇళ్ల స్థలాలుగా నమోదయ్యాయని పేర్కొన్నారు.అంతటి దేవయ్య కుటుంబానికి సంబంధించిన స్థలంపై గతంలో కూడా వివాదం ఏర్పడగా కోర్టును ఆశ్రయించామని, 1993లో కాంప్రమైజ్ డిక్రీ ఆర్డర్ కూడా పొందినట్లు గ్రామస్తులు తెలిపారు. అనంతరం వారి వారసులు అంతటి వీరయ్య, యాదయ్య, సత్తయ్యలు అదే స్థలంలో నివాసం కొనసాగిస్తూ వచ్చారని చెప్పారు. 2015?16లో జరిగిన రివిజన్ రికార్డుల్లో తమ ఇళ్లకు, పేర్లకు సంబంధించిన వివరాలు నమోదయ్యాయని, 2017?18లో రికార్డులు ఆన్‌లైన్ చేసిన సమయంలో కూడా అసెస్‌మెంట్ నంబర్లు తమ పేర్లపై నమోదయ్యాయని తెలిపారు. పాత ఇళ్లు శిథిలావస్థకు చేరడంతో, అందుబాటులో ఉన్న పత్రాలు,గ్రామపంచాయతీ అనుమతులతో కొత్త ఇళ్ల నిర్మాణం చేపట్టామని, గ్రామస్తులు వివరించారు.ఇటీవల తమపై భూమి ఆక్రమణకు సంబంధించిన ఆరోపణలు చేస్తూ అధికారులకు ఫిర్యాదులు చేయడం జరిగిందని, అయితే తాము ఎలాంటి భూమిని ఆక్రమించలేదని గ్రామస్తులు స్పష్టం చేశారు. తమ వద్ద ఉన్న సేల్ డీడ్లు, రెవెన్యూ రికార్డులు, ఇంటి అనుమతులు, అసెస్‌మెంట్ వివరాలు, పాత రికార్డులు మరియు ఇతర ఆధారాలను ప్రజావాణిలో అధికారులకు సమర్పించినట్లు తెలిపారు.
భూమికి సంబంధించిన అన్ని రికార్డులను సమగ్రంగా పరిశీలించి, వాస్తవ పరిస్థితులను నిర్ధారించిన అనంతరం న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ను గ్రామస్తులు కోరారు. సుమారు 60 సంవత్సరాలుగా ఆయా స్థలాల్లో నివసిస్తున్న కుటుంబాల సమస్యను అధికారులు సానుకూలంగా పరిశీలించి, తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అంతటి వీరయ్య, అంతటి బుచ్చమ్మ, అంతటి సత్తయ్య, అంతటి ధనరాజ్, ముద్దంగుల నరసింహ,మన్నె ఇంద్ర సేన రెడ్డి ,మన్నె నర్సిరెడ్డి, మన్నె చిత్రసేన రెడ్డి ,వార్డ్ మెంబర్స్ ఉడుగు నాగరాజు, వీరమల్ల కార్తీక్ గౌడ్, ఏనుగు రఘుపతి, ఇద్దయ్య సంపంగి, గ్రామ ప్రజలు ఏనుగు బుచ్చిరెడ్డి,సిద్ధ గౌని శ్రీనివాస్, కారంగా మారయ్య, మన్నే సత్తిరెడ్డి, మన్నె శంకర్ రెడ్డి,అంతటి శంకరయ్య, ఏర్పుల బుచ్చయ్య, కుమ్మరి వెంకటయ్య, కరింగ యాదయ్య, టంగుటూరి బాబు, సిద్ధ గౌని గోపాల్, రేవల్లి ఎల్లయ్య, రేవెల్లి సత్తయ్య, సయ్యద్ నజీర్, ముద్దం యాదయ్య, పల్చం యాదయ్య, అనిమల్లా రాములమ్మ, పల్లె జయలక్ష్మి ,అంతటి కిష్టమ్మ, అంతటి యాదమ్మ, గుడిమల్కాపురం గ్రామానికి చెందిన పలువురు ప్రజలు పాల్గొని ప్రజావాణిలో ఫిర్యాదు సమర్పించారు.



# గుడి భూమిలో సబ్‌స్టేషన్ వద్దు వేరే చోట నిర్మించాలి : యాదవ సంఘం డిమాండ్



**మాడుగులపల్లి సెప్టెంబర్ 21 (జనంసాక్షి):**
నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం దాచారం గ్రామ శివారులోని గంగమ్మ తల్లి దేవాలయ ఆవరణలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయవద్దని, దానిని గ్రామంలో మరో చోటికి తరలించాలని యాదవ సంఘం నాయకులు కోరారు ఈ మేరకు సోమవారం మండల కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజావాణి అధికారి కి వినతిపత్రం సమర్పించారు అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ గ్రామ శివారులోని సర్వే నంబర్ 507 లో గల భూమిని ఆక్రమణలకు గురికాకుండా గత కొన్నేళ్లుగా కాపాడుకుంటూ వస్తున్నామని, అక్కడే గంగమ్మ తల్లి ఆలయాన్ని నిర్మించి పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు ప్రతి సంవత్సరం ఇక్కడ ఎంతో వైభవంగా గంగమ్మ జాతర జరుగుతుందని, ఆ సమయంలో వేలాది మంది భక్తులు హాజరవుతారని పేర్కొన్నారు. ఇటువంటి ప్రాముఖ్యత ఉన్న ఆలయ ప్రాంగణంలో సబ్‌స్టేషన్ ఏర్పాటు చేస్తే జాతర సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు ఆలయ ప్రాముఖ్యతను, భక్తుల భద్రతను పరిగణనలోకి తీసుకుని సబ్‌స్టేషన్‌ను ఇక్కడ కాకుండా గ్రామంలోని వేరే స్థలంలో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు గొల్లపిల్లి నాగరాజు, బుర్రి మల్లయ్య, బుర్రి సైదులు, బెల్లి సతీష్, బుర్రి వంశీ, బుర్రి సతీష్, బుర్రి సందీప్, జక్కలి శంకర్, బెల్లి కిరణ్, నూకల సైదులు, లోడంగి వెంకన్న, నల్లబోతు నాగరాజు, కొత్త శంకర్, సింగం శివ, జక్కలి సతీష్, నల్లబోతు సైదులు, మొకిరాల నాగయ్య, నూకల వెంకన్న, సింగం పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ భవాని బైక్ పాయింట్ ను ప్రారంభించిన ఇ.ఎల్.వి భాస్కర్

**చౌటుప్పల్ సెప్టెంబర్ 21(జనంసాక్షి)**
చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లి రోడ్డులో పి.బి.గార్డెన్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ భవాని బైక్ పాయింట్ ను ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్ రిబ్బన్ కట్ చేసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రారంభోత్సవ కానుకగా రూ. 20,000 వేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యువత ఉపాధి మార్గాలను ఎంచుకుంటే తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన పేర్కొన్నారు.



# పేదల వైద్యానికి సీఎం సహాయనిధి భరోసా

## 52 మంది లబ్ధిదారులకు రూ.47.65 లక్షల చెక్కులు పంపిణీ

**జనంసాక్షి, మిర్యాలగూడ :**
పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య చికిత్సలో సీఎం సహాయనిధి అండగా నిలుస్తోందని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. మిర్యాలగూడలోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో సోమవారం నియోజకవర్గానికి చెందిన 52 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.47,65,400 విలువైన సీఎం సహాయనిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందులతో వైద్యం చేయించుకునే కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సీఎం సహాయనిధి అందేలా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ సెల్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, 25వ వార్డు కౌన్సిలర్ మనోజ్, నాయకులు తలకొప్పుల సైదులు, జవహర్ నాయక్, కొమ్ము దాసు, శ్రీనివాస్, వెంకటరెడ్డి, సురేష్, సేవా నాయక్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# బస్సు సమయం మార్చాలంటూ ప్రజావాణిలో విద్యార్థుల ఫిర్యాదు




**తుంగతుర్తి సెప్టెంబర్ 21 (జనంసాక్షి)**
ఆర్టీసీ అధికారులు బస్సు సమయాల వేళలు మార్పు విద్యార్థుల పాలిటి శాపం గా మారింది, కాలేజీ సమయానికి బస్సులు లేకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు దీంతో కాలేజీ విద్యార్థులు ప్రిన్సిపాల్ తో కలిసి ప్రజావాణిలో బస్సులు కాలేజీ సమయానికి వేయాలంటూ అధికారులకు ఫిర్యాదు చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతకాలేజ్ సమయానికి అనుకూలంగా బస్సులు నడవకపోవడం వల్ల మేము చదువులు ఇబ్బందులు పడుతున్నాము అని ఈ విషయంపై ధర్నా చేసిన ఆర్టీసీ అధికారులు కనికరించలేదని అన్నారు, అరవ పెల్లి, సీతారాంపురం, వెలుగు పల్లి గ్రామాల నుండి ఇంటర్ విద్య కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్నామన్నారు, కాలేజీ సమయానికి బస్సులు లేకపోవడంతో ఆటోలను ఆశ్రయించి ఇబ్బందులు పడుతున్నామన్నారు, గతంలో సూర్యాపేట నుండి తుంగతుర్తి కి రెండు బస్సులు రెగ్యులర్ రెగ్యులర్గా నడిచేవని కానీ ఇటీవల ఒక బస్సు మాత్రమే సూర్యాపేట నుండి తుంగతుర్తి కి నడుపుతున్నారని దీనివల్ల అధికారులు బస్సు సమయాన్ని మార్పు చేయడంతో సరైన సమయానికి కాలేజీకి చేరుకోలేక ఇబ్బందులు పడుతున్నావని అన్నారు, ముఖ్యంగా సాయంత్రం వేళలో మూడు గంటలకే తుంగతుర్తి నుండి సూర్యాపేటకు బస్సు ఉందని ఆ తర్వాత ఆరు గంటలకు తుంగతుర్తి నుండి సూర్యాపేటకు బస్సు ఉండడం వల్ల కాలేజీ అనంతరం ఇంటికి వెళ్లడం ఇబ్బందిగా ఉందని అన్నారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి అర్వపల్లి నుండి ఉదయం 9 గంటలకు సాయంత్రం తుంగతుర్తి నుండి నాలుగు గంటలకు లేక నాలుగున్నరకు బస్సు నడిచేటట్లు చూడాలని అధికారులను విజ్ఞప్తి చేస్తున్నాము అంతేకాక తుంగతుర్తిలో కార్యాలయాలలో పని చేసే సిబ్బంది సాయంత్రం బస్సు లేకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నారు, కావున తమరు స్పందించి బస్సు వేసేటట్లు అధికారులతో మాట్లాడి న్యాయం చేయగలరని కోరారు.



# ఆచార్య శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ 14వ వర్ధంతి

**సంస్థాన్ నారాయణపురం. సెప్టెంబర్ 21. (జనం సాక్షి):**
నారాయణపురం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ పరిధిలోని చావుడి వద్ద ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ 14వ వర్ధంతి కార్యక్రమాన్ని విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించబడింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు మాట్లాడుతూ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలను భారతదేశ స్వాతంత్రం కోసం గాంధీజీతో పాటు పోరాటంలో పాల్గొన్నారు అని అన్నారు. మా తెలంగాణ రాష్ట్రం మాకు కావాలని, తొలిసారిగా గొంతు విప్పినటువంటి తొలి తెలంగాణ ఉద్యమకారుడు ఆనాడు ముఖ్యమంత్రి పదవి ఇస్తానన్నా కానీ నాకు తెలంగాణనే కావాలన్నా గొప్ప రాజకీయ పండితుడు ఆచార్య లక్ష్మణ్ బాపూజీ అని, ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షులు సూరపల్లి శివాజీ, వంగరి రఘు, సూరపల్లి వెంకటేష్, సభ్యులు దోర్నాల అంజయ్య, మేకని రామకృష్ణ , చేనేత సహకార సంఘం అధ్యక్షులు, డైరెక్టర్లు చిలుకూరి శ్రీను, పగిడిమర్రి విష్ణు, దోర్నాల అంజయ్య, సంగిశెట్టి అనంత, మేకని యాదగిరి, దువ్వ విజయలక్ష్మి , సూరపల్లి రాములు, సంగిశెట్టి ధనంజయ, విడం వెంకటేశం, గుర్రం సత్తి, మీకని బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఎండిపోయిన వరి పొలాల పరిశీలన..



**కనగల్లు, సెప్టెంబర్ 21 (జనం సాక్షి)**
భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మండలంలోని దోరేపల్లి గ్రామంలో ఎండిపోయిన వరి పంట పొలాలను సోమవారం పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ సాగునీరు రాక, కరెంటు కోతలతోఆరుగాలం శ్రమించి పండించిన పంటలు కళ్ళ ముందే ఎండిపోతుంటే రైతుల బాధలు వర్ణాతీతం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పంట నష్టం కింద ఎకరానికి 30 వేల రూపాయలు రైతుకు నష్టపరిహారంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ మాజీ అధ్యక్షులు వీరెల్లి చంద్రశేఖర్, మండల పార్టీ అధ్యక్షులు పి బిక్షం, మండల ప్రధాన కార్యదర్శి పంతంగి సైదులు గౌడ్, ఆదిమల్ల దేవేందర్, నరేందర్ గౌడ్, కిసాన్ మోర్చా నాయకుల యానాల కరుణాకర్ రెడ్డి, జిల్లా శేఖర్, దుర్గ ప్రసాద్, కానుగు నాగరాజు, బిక్షం, సైదులు, తదితరులున్నారు.

# యూరియా యాప్ బుకింగ్ పై ప్రజావాణిలో ఫిర్యాదు

## ఆమ్ ఆద్మీ పార్టీ మండల కన్వీనర్ పి శ్రీనివాస్




**తుంగతుర్తి సెప్టెంబర్ 21 (జనంసాక్షి)**
యూరియా యాప్ బుకింగ్ పై రైతులకు అవగాహన కల్పించి రైతులందరికీ యూరియా అందజేసేటట్లు బాధ్యత అధికారులు తీసుకోవాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలో ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ మండల కన్వీనర్ పి శ్రీనివాస్ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల వద్ద ఆండ్రాయిడ్ సెల్ ఫోన్లు లేకపోవడం వల్ల సకాలంలో యూరియా యాప్ లో బుకింగ్ చేసుకోలేక పోతున్నారని అన్నారు, ముఖ్యంగా రైతులు ఫోన్లు ఉపయోగించడంలో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు, దీనికి ప్రత్యామ్నాయంగా రైతు వేదికల క్లస్టర్లలో అధికారులు అందుబాటులో ఉండే రైతులకు యూరియా యాప్ బుకింగ్ పై అవగాహన కల్పించాలన్నారు, ప్రస్తుత సీజన్లో వర్షాలు కురిసినందున యూరియా డిఎపి అందుబాటులో ఇచ్చేటట్లు అధికారులు శ్రద్ధ తీసుకోవాలని అన్నారు, రైతు వేదికల ద్వారా రైతులకు కిసాన్ కార్డులు అందించాలని కోరారు.

# కేంద్ర రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

## ఏ ఐ కె ఎమ్ ఎస్ జాతీయ నాయకులు జెవి చలపతిరావు




**ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 21 (జనంసాక్షి)**
కేంద్ర రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జాతీయ నాయకులు జెవి చలపతిరావు అన్నారు. సమైక్య పోరాటాల ద్వారానే ప్రజా, కార్మిక, రైతు సంక్షేమాభివృద్ధి పథకాలు సాధ్యమని అన్నారు. ఈ నెల 28, 29, 30 తేదీల్లో జరగబోయే ఏఐకెఎంఎస్ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సోమవారం ?ఖమ్మం నగర వీధులు ఎర్రజెండాల చైతన్యంతో, శ్రమజీవుల సమర శంఖారావంతో ప్రతిధ్వనించాయి. చెమట చిందించి దేశానికి అన్నం పెట్టే రైతు, సమాజ పురోగతికి వెన్నెముకగా నిలిచే కార్మికుడి హక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్), సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో సమరభేరి మోగించారు. డప్పు దెబ్బల ఉద్వేగం, రెడ్ షర్ట్ వాలంటీర్ల క్రమశిక్షణతో కూడిన అడుగుల చప్పుడు నడుమ జిల్లా కార్యాలయం నుండి ఎన్ఎస్పి రోడ్డు, రైతు బజార్, భక్త రామదాసు కళాక్షేత్రం, మయూరి సెంటర్, ఇల్లందు క్రాస్ రోడ్డు మీదుగా సాగిన భారీ ప్రదర్శన నగర ప్రజల్లో నవచైతన్యాన్ని నింపింది. ఈ సందర్భంగా జె.వి. చలపతిరావు మాట్లాడుతూ రైతు, వ్యవసాయ కార్మికుడు, కార్మికుడు, పేద కుటుంబం ఎదుర్కొంటున్న సమస్యలను పాలకులు విస్మరించారన్నారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించకపోతే కుటుంబాన్ని ఎలా పోషించాలనే ఆందోళనలో రైతు ఉన్నాడని, ఉపాధి అవకాశాలు తగ్గితే కూలీ కుటుంబాల జీవనం ప్రశ్నార్థకంగా మారుతుందని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం సాధించిన హక్కులు, చట్టాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు.దేశవ్యాప్తంగా కరువు పరిస్థితులు నెలకొన్నాయని పేర్కొంటూ తక్షణమే కరువు సహాయ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, పంట ఉత్పత్తి వ్యయంపై 50 శాతం కలిపి కనీస మద్దతు ధర నిర్ణయిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని, ఎంఎస్పీకి చట్టబద్ధత కల్పించాలని కోరారు. రైతుల రుణమాఫీ, పంట రుణాలు, ప్రకృతి వైపరీత్యాల నష్టపరిహారం, పంటల బీమా వంటి అంశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**ఉపాధి హామీని బలహీనపరిస్తే పేదలపై ప్రభావం**

ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని చలపతిరావు అన్నారు. పథకం పేరు మార్పు, రాష్ట్రాల వాటాను పెంచే చర్యలు వంటి అంశాలు గ్రామీణ పేదల ఉపాధిపై ప్రభావం చూపవచ్చని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు ఉపాధి కల్పించే పథకాలను బలోపేతం చేయాలని కోరారు. అంత్యోదయ పథకం కింద నిరుపేద కుటుంబాలకు అందుతున్న బియ్యం పరిమాణాన్ని తగ్గించే ప్రతిపాదనలు పేద కుటుంబాల ఆహార భద్రతపై ప్రభావం చూపుతాయని ఆయన అన్నారు. నిరుపేదలకు అందుతున్న 35 కిలోల బియ్యం విధానాన్ని యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.విద్యుత్ రంగంలో మార్పులు సామాన్యులపై భారం కాకూడదు విద్యుత్ సవరణ బిల్లు?2025పై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ రంగంలో రాష్ట్రాల హక్కులు పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. స్మార్ట్ మీటర్లు, ముందస్తు చార్జీలు, క్రాస్ సబ్సిడీ వంటి అంశాలు సామాన్య వినియోగదారులు, రైతులపై ప్రభావం చూపకుండా చూడాలని కోరారు. తెలంగాణలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సరఫరాను కొనసాగించాలని, భవిష్యత్తులో వ్యవసాయ మోటార్లకు మీటర్లు ఏర్పాటు చేసి రైతులపై అదనపు భారం మోపే పరిస్థితి రాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించే చర్యలను అడ్డుకోవాలని కోరారు.ప్రజా, కార్మిక, రైతు హక్కుల పరిరక్షణ కోసం రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు, పేదలు, ప్రజలు కలిసి ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని జె.వి. చలపతిరావు పిలుపునిచ్చారు. ప్రజల జీవన భద్రత, రైతుల పంటకు గిట్టుబాటు, కార్మికుల ఉపాధి, పేదల సంక్షేమం కోసం సాగించే ప్రజా ఉద్యమాల్లో ఐక్యతే ప్రధాన బలమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి. కోటేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు, మామిడాల బిక్షపతి, గెని ఐలయ్య, మాజీ రాష్ట్ర కార్యదర్శి మండల వెంకన్న, రాష్ట్ర నాయకులు బండారి ఐలయ్య, నందగిరి వెంకటేశ్వర్లు, ఏనుగు చంద్రారెడ్డి, శంకర్, సైదులు, దేవేందర్, జడ సత్యనారాయణ, ఆదిలక్ష్మి, వై. ప్రకాష్, వెంకటరామిరెడ్డి, ఐఎఫ్టియు నాయకులు అనురాధ, పిఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి మంగా, ఎం. గిరి, ఎస్కే కాసిం, రాజేంద్రప్రసాద్, లక్ష్మీనారాయణ, రమేష్, అరుణోదయ జిల్లా అధ్యక్ష కార్యదర్శు కిషన్, నాగన్న, ఐ వెంకన్న, జానకి, లక్ష్మక్క, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానమంటే.. పరమేశ్వరుడికి నైవేద్యం



**హలియా సెప్టెంబర్ 21 జనంసాక్షి**
దైవ కార్యక్రమంలో అన్నదానం చేయడం అంటే పరమేశ్వరుడికి నైవేద్యం సమర్పించినట్టు అని హాలియా సర్కిల్ ఇన్స్పెక్టర్ రాఘవరావు హాలియా మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్ కౌన్సిలర్లు చెరుపల్లి ముత్యాలు చిట్టిపోలు శ్రీదేవి కరుణాసాగర్ అన్నారు సోమవారం హాలియాలో సాగర్ రోడ్ లో ఆర్యవైశ్య సంఘం కిరాణం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద స్వామివారిని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరంమహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు సందర్భంగా మాట్లాడుతూ. అన్ని దానాల కంటే అన్నదానం మించిన దానం మరొకటి లేదని అన్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం అర్చనీయమన్నారు. అంతకుమునుపు ఉదయం 9 గంటలకు ఆలయ అర్చకుడు రమణ శర్మ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో మహిళలుకుంకుమ పూజ నిర్వహించారు ఆలయ కమిటీ సభ్యులు సిఐని కౌన్సిలర్ ను ఘనంగా సన్మానించారు. అన్న ప్రసాద వితరణకు కార్యక్రమానికి 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన తేలపోలు రవి దంపతులను ఘనంగా సన్మానించారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కిరాణం అసోసియేషన్ అధ్యక్షుడు చిట్టి పో లు శ్రీనివాసులు ఏర్పాట్లు గావించారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు మిట్టపల్లి వాసులు చీదళ్ల లింగయ్య. వీరమళ్ళ కృష్ణయ్య కిరాణం అసోసియేషన్ అధ్యక్షుడు చిట్టి పోలు శ్రీనివాసులు పోలా సైదులు మంచుకొండ ప్రభాకర్ కొండూరు వెంకటేశ్వర్లు కొండూరు గణేష్. మంచుకొండ ఎంకన్న ఊర వేణు పాంపాటి వెంకటేశ్వర్లు వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు శేఖరు కొండూరు శోభన్ బాబు కొండూరు గణేష్ పాంపాటి నిర్మలాదేవి గార్లపాటి శోభా మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు కృషి చేయాలి

**ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్**

**చౌటుప్పల్ సెప్టెంబర్ 21(జనం సాక్షి )**
తెలంగాణ ఉద్యమ నేత స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్ అన్నారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా చౌటుప్పల్ లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటం, ప్రజాసేవను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఆయన ఆశయాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు.



## శ్రీ లక్ష్మీ గణపతి యూత్ ఆధ్వర్యంలో ఘనంగా గణపతి హోమం

**హాలియా సెప్టెంబర్:21 (జనం సాక్షి)**
హాలియా: నవరాత్రి ఉత్సవంలో భాగంగా శ్రీ లక్ష్మీ గణపతి యూత్ ఆధ్వర్యంలో పేరూరు రోడ్డులో నెలకొల్పిన మట్టిగణపతి మండపం వద్ద హోమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ ఈ హోమ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల విజయవాడభవాని అమ్మవారు ఆధ్వర్యంలో మంత్రోచ్చారణల మధ్య గణపతి హోమం భక్తిశ్రద్ధలతో కొనసాగింది. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ గణపతి యూత్ సభ్యులు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం భక్తుల సహకారంతో వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. 30వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా మరింత భక్తిశ్రద్ధలతో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హ లియా పట్టణ ఆర్యవైశ్య సంగం అధ్యక్షులు మంచుకొండ ప్రభాకర్ హాలియా క్లబ్ అధ్యక్షుడు పొట్టు ముత్తు వెంకటేష్ బచ్చు సతీష్ బచ్చు వెంకన్న మహేష్ పోలిశెట్టి మహేష్ సముద్రాల అరవిందు మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన సేవకు వేదికగా ఆత్మకూరు.. 200 మందికి పురస్కారాలు




**ఆత్మకూర్ (ఎం) జనంసాక్షి**
మండలంలో ని పీఎస్ గార్డెన్స్‌లో భారత్ రక్తదాన సేవా మిషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సంస్థ అధ్యక్షులు డాక్టర్ నవీన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రెండు రాష్ట్రాల్లో రక్తదానం, సామాజిక సేవా కార్యక్రమాల్లో విశేష సేవలు అందిస్తున్న రక్తదాతలు, సామాజిక సేవకులను గుర్తించి సుమారు 200 మందికి బెస్ట్ సర్వీస్ అవార్డు–2026, బెస్ట్ టీచర్ అవార్డు2026లను అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు నవీన్ బాబు, హేమంత్ మాట్లాడుతూ సామాజిక సేవను లక్ష్యంగా చేసుకుని సేవలందిస్తున్న వారిని, రెండు రాష్ట్రాల్లోని రక్తదాతలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఒక టీమ్‌గా ఏర్పాటు చేయడమే సంస్థ ప్రధాన ఉద్దేశమన్నారు. భవిష్యత్‌లో అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరల్డ్ రికార్డ్ బ్లడ్ డోనర్ సంపత్ మాట్లాడుతూ యువతను రక్తదానం, సామాజిక సేవల వైపు ప్రోత్సహించేలా అవార్డుల ప్రదానం నిర్వహించడం అభినందనీయమన్నారు×. కార్యక్రమాన్ని నిర్వహించిన భారత్ రక్తదాన సేవా మిషన్ అసోసియేషన్ నిర్వాహకులను అభినందిస్తూ, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ శు భాకాంక్షలు తెలిపారు. మరో ముఖ్య అతిథి గౌతమ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికిసహాయం చేస్తూ, అన్నదానం తదితర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సుమారు 200 మందిని గుర్తించి పురస్కారాలతో సత్కరించడం సంతోషకరమైనవిషయమన్నారు. సంస్థకు తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, అతిథులు మబ్బు మహేష్, యంగ్ ఇండియన్ బ్లడ్ బాలు, ఎయిమ్ హాస్పిటల్ అడిషనల్ ప్రొఫెసర్ యతుకూల్, మానసిక వికలాంగుల సంఘంఅధ్యక్షురాలు రేణుక, ఆర్ఆర్‌కే ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆర్కే, డాక్టర్ మున్నూరు షరీఫ్ అహ్మద్, పైళ్ల లక్ష్మారెడ్డి తదితరులు, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

